Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 253 | హైదరాబాద్ | మంగళవారం 28 జూలై 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# కాళేశ్వరంపై ఉద్దేశపూర్వక రాజకీయాలు



## కాంగ్రెస్‌పై కేటీఆర్ ధ్వజం

నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నారైతులకు అందించడం లేదు

కాళేశ్వరంపై ఇచ్చింది ఎన్‌డీఏ రిపోర్ట్ అంటూ ఎద్దేవా

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రాజకీయాలు చేస్తోందని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రస్తుతం కన్నెపల్లి వద్ద తగిన నీటి మట్టం ఉన్నందున పంప్‌హౌస్‌ల ద్వారా నీటిని ఎత్తిపోయే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం రైతులకు నీరు అందించడం లేదన్నారు.

న్యూఢిల్లీ, జూలై 27 (ప్రజాతీర్పు)

అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో గ్రౌటింగ్ పూర్తయిన తర్వాత పరిమిత స్థాయిలో నీటిని నిల్వ ఉంచి మూడు పంప్‌హౌస్‌ల ద్వారా నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందని రిటైర్డ్ ఇంజినీర్లు సూచించారని తెలిపారు. సోమవారం కేటీఆర్ ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన నివేదిక రాజకీయ ప్రేరేపితమైందని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేయ కుండానే 48 గంటల్లో నివేదిక ఇచ్చారని, అందుకే దానిని బీఆర్ఎస్ ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్ కాదు ఎన్‌డీఏ రిపోర్ట్ అని ఎద్దేవా చేశారు. రూ. 8.5 కోట్లతో కాఫర్ డ్యామ్ నిర్మిస్తే నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందని ప్రభుత్వ ఇంజినీర్లు నివేదిక ఇచ్చినా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. తుమ్మిడిహెట్టి సాధ్యం కాకపోవడంతోనే నిపుణుల సూచనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టును రీడిజైన్ చేశామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐటీ ఉద్యోగాల సంఖ్య తగ్గిపో యిందని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన ఆదిలాబాద్, నిజామాబాద్, నల్లగొండ, ఖమ్మం ఐటీ టవర్లను కాంగ్రెస్ ప్రభు త్వం వినియోగించుకోవడంలో విఫలమైం దన్నారు. ఏఐ, ఎమర్జింగ్ టెక్నాలజీల్లో యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వకపోవడంతో ఉద్యోగ అవకా శాలు తగ్గుతున్నాయని విమర్శించారు. టీ--ఫైబర్ ప్రాజెక్టును పూర్తి చేస్తే ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ

- మిగతా 2వ పేజీలో



## పీకేఓసీ సింగరేణికే ఇవ్వాలి

టెండర్ల నుంచి జెన్‌కో వెనక్కి తగ్గాలి

- కొత్త బ్లాకులు తీసుకోకుండా ఆదాయానికి గండికొట్టిన బీఆర్ఎస్
- పబ్లిక్ పరీక్షల అక్రమాల నిరోధక బిల్లుకు కాంగ్రెస్ సహకరిస్తలేదు
- పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ రేవంత్‌రెడ్డి రాజీనామా చేస్తారా?: కిషన్‌రెడ్డి

- 2లో



## లోక్‌సభలో పేపర్‌లీకేజీల బిల్లు

లీకేజీ వ్యక్తిగత నేరగాళ్లకు గరిష్టంగా పదేళ్ల జైలు, రూ. 50 లక్షల జరిమానా

- వ్యవస్థీకృత నేరగాళ్లకు గరిష్టంగా ఏడేళ్ల జైలు, రూ. 10 కోట్ల జరిమానా
- అన్ని రాష్ట్రాలు, యూటీల్లో లీకేజీ కేసుల విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు
- విపక్షాల నిరసనల మధ్యే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్రం

న్యూఢిల్లీ, జూలై 27 (ప్రజాతీర్పు)

ప్రతిష్ఠాత్మక నీట్ వంటి కీలక పోటీపరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలతో ఉద్యమించిన విద్యార్థిలోకాన్ని శాంతింపజేసేందుకు, లీకేజీ నేరగాళ్ల వెన్నులో వణుకుపుట్టేలా అత్యంత కఠిన శిక్షలు, అత్యధిక జరిమానాలతో నూతన చట్టానికి తుదిరూపునిచ్చి సంబంధిత బిల్లును

- మిగతా 2వ పేజీలో



# హైడ్రా రంగనాథ్‌ను తొలగించండి

## సీఎస్‌కు రాష్ట్ర హైకోర్టు కీలక ఆదేశం

- ఒకే అధికారిపై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఏంటి?
- హైకోర్టుకు బేషరతుగా క్షమాపణ చెప్పిన రంగనాథ్

హైడ్రా కమిషనర్, సీనియర్ ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లోతుకుంట భూముల వ్యవహారానికి సంబంధించిన కోర్టు ధిక్కరణ పిటిషన్ విచారణలో భాగంగా సోమవారం హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది. రంగనాథ్‌ను హైడ్రా కమిషనర్ పదవి నుంచి తక్షణమే తప్పించాలని, ఆయన స్థానంలో ఐజీ స్థాయి అర్హత కలిగిన అధికారిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజుకు ధర్మాసనం ఆదేశాలు జారీచేసింది.

హైదరాబాద్, జూలై 27 (ప్రజాతీర్పు)

ఒకే అధికారిపై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉండటం అత్యంత ఆందోళనకరమని కోర్టు వ్యాఖ్యానించింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లోతుకుంట పరిధిలోని సర్వే నంబర్లు 1, 2లో ఉన్న 40 ఎకరా ల భూమికి సంబంధించిన వివాదంలో హైకోర్టు, సుప్రీంకోర్టు ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ హైడ్రా అధికారులు జోక్యం చేసుకున్నారని ఆరోపిస్తూ శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా ఫెన్సింగ్ తొలగించారని, మధ్యంతర ఉత్తర్వులను ఉల్లంఘించారని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై ఇప్ప టికే 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని ధర్మాసనం ప్రస్తావించిం ది. ఒకే అధికారిపై ఇన్ని కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఎందుకు వచ్చాయని

- మిగతా 2వ పేజీలో



## హైడ్రాను బ్యాన్ చేయాలి

హైదరాబాద్, జూలై 27 (ప్రజాతీర్పు)

హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్‌ను తొలగించాలనే హైకోర్టు తీర్పును బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు స్వాగతించారు. హైకోర్టు తీర్పు సీఎం రేవంత్‌కు చెంపదెబ్బ అంటూ మండిపడ్డ రాంచందర్‌రావు.. హైడ్రాను సైతం బ్యాన్ చేయాలన్నారు. హైడ్రాను

- మిగతా 2వ పేజీలో



## శాంతియుత నిరసన రాజ్యాంగపరమైన హక్కు

ఆందోళన చేస్తున్నారని లాఠీచార్జి తగదు

- ఢిల్లీ పోలీసులకు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మందలింపు
- విద్యార్థులపై లాఠీచార్జిని తప్పుబడుతూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ
- విధుల్లో పోలీసులు క్షతగాత్రులవడంపై ఆందోళన

న్యూఢిల్లీ, జూలై 27 (ప్రజాతీర్పు)

'శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై బలప్రయోగాన్ని సమర్థించలేం. నిరసన తెలిపే హక్కు పౌరులకు భారత రాజ్యాం గం ప్రసాదించిన ప్రాథమిక హక్కు. రాజ్యాంగం కల్పించిన హక్కును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందే. కేవలం నిరసన తెలుపుతున్నారన్న కారణంతో లాఠీచార్జి తగదు. మితిమీరిన

- మిగతా 2వ పేజీలో



## అర్ధాకలితో ఏ బిడ్డా బడికి వెళ్లొద్దు

విద్యార్థుల భవిష్యత్తే.. రాష్ట్ర భవిష్యత్: భట్టి

ఉచిత పథకాలనేవి రాష్ట్ర ప్రజలపై ప్రభుత్వం పెట్టే పెట్టుబడి

పాఠశాలల్లో అల్పాహార పథకం ప్రారంభం

మధిర, జూలై 27 (ప్రజాతీర్పు)

ఉచిత పథకాలనేవి రాష్ట్ర ప్రజలపై ప్రభుత్వం పెట్టే పెట్టుబడి అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మిడిమిడి జ్ఞానంతో చాలామంది ఉచిత పథకాలపై విమర్శ చేస్తున్నారన్నారు. పరిశ్రమలు, ప్రాజెక్టులు, ఇతర అనేక అంశాలపై మాదిరిగానే పేదలు, దళితులు,

- మిగతా 2వ పేజీలో



## సమన్వయం లేదు.. కలహాలు పెరిగాయి

ప్రభుత్వం, పార్టీ మధ్య కలహాలు పెరిగినట్లు నివేదికలొచ్చాయి

మంత్రులు నియోజకవర్గాలకే పరిమితమయ్యారు

- సమన్వయం చేసుకోకుంటే మేమే రంగంలోకి దిగుతాం..
- పార్టీలో సమన్వయ లోపాలను సరిదిద్దేలా చర్యలకు మీనాక్షికి ఆదేశం
- రేపు ఢిల్లీలో పీసీసీ సమన్వయ కమిటీ సమావేశం
- సీఎం, పీసీసీ చీఫ్, ఇన్‌చార్జీల భేటీలో కాంగ్రెస్ అధిష్టానం హెచ్చరికలు

2లో

# హైడ్రా రంగనాథ్‌ను తొలగించండి

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. కోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పాటించకుండా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందా అని నిలదీసింది. సెక్రటరీ హోదాలో ఉన్న ఉన్నతాధికారి కోర్టు ఆదేశాలను పదేపదే ధిక్కరించడం న్యాయపాలన స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేసింది. ప్రతి పౌరుడికి కోర్టు ను ఆశ్రయించే రాజ్యాంగ హక్కు ఉందని, ఆ హక్కును అధికారులు గౌరవించాలని ధర్మాసనం పేర్కొంది. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ జోక్యం చేసుకుని పూర్తి స్థాయి అఫిడవిట్ దాఖలు చేస్తామని కోర్టుకు తెలిపారు. అనంతరం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అఫిడవిట్ సమర్పిస్తూ కోర్టుకు బేషరతుగా క్షమాపణలు తెలిపారు. దేశ న్యాయవ్యవస్థపై, కోర్టులపై తనకు సం పూర్ణ విశ్వాసం, అత్యున్నత గౌరవం ఉన్నాయని పేర్కొన్నారు. లోతుకుంట సర్వే నంబ ర్లు 1, 2లోని 40 ఎకరాల భూమిలోకి హై డ్రా సిబ్బంది ప్రవేశించలేదని, అక్కడ ఎ లాంటి కూల్చివేతలు లేదా ఇతర చర్యలు చేపట్టలేదని అఫిడవిట్‌లో వివరించారు. ఈ వ్యవహారంలో పిటిషనర్ వాస్తవాలను వక్రీకరించి కోర్టును తప్పుదోవ పట్టించే ప్రయ త్నం చేశారని కూడా ఆరోపించారు. ఇప్పటివరకు జరిగిన పరిణామాలపై బేషరతుగా




క్షమాపణలు కోరుతూ, న్యాయస్థానాల పట్ల తమకు ఉన్న గౌరవాన్ని పునరుద్ఘాటించారు. అయితే రంగనాథ్ సమర్పించిన అఫిడవిట్ తో హైకోర్టు సంతృప్తి చెందలేదు. ఇప్పటికే 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు నమోదై ఉండ టం సాధారణ విషయం కాదని, ఇది అధికారుల పని తీరుపై తీవ్రమైన ప్రశ్నలు లేవనె త్తుతోందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. బలగం, భారీ యంత్రాలు ఉన్నాయని ఇష్టారీతిన వ్యవహరిస్తే ఎలా అని ప్రశ్నించింది. ఒకే అధికారి చర్యల కారణంగా కోర్టు ధిక్కర ణ కేసులు వరుసగా నమోదవుతుండటం న్యాయపాలనకు మంచిది కాదని పేర్కొంది. ఇలాంటి పరిస్థితుల్లో అదే అధికారిని అదే పదవిలో కొనసాగించడం సమంజసం కాద ని స్పష్టం చేసింది. లోతుకుంట భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు స్టేటస్ కో అమ ల్లో ఉన్నప్పటికీ మళ్లీ అదే భూమికి సంబంధించి చర్యలు చేపట్టడం ఎలా జరిగిందని కూడా ధర్మాసనం ప్రశ్నించింది. నిబంధనలను, కోర్టు ఉత్తర్వులను పక్కనబెట్టి వ్యవహా రిస్తే ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వా సం దెబ్బతింటుందని పేర్కొంది. రంగనాథ్ హైడ్రా కమిషనర్‌గా కొనసాగితే 'రూల్ ఆఫ్ లా' సూత్రానికే భంగం కలిగే ప్రమాదం ఉం దని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఏవీ రంగనాథ్‌ను హైడ్రా కమిషనర్ పదవి నుంచి తక్షణమే తప్పించాలని, ఆయన స్థానంలో ఐజీ స్థాయి అర్హత కలిగిన అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధా న కార్యదర్శికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసిం ది. ఈ ఉత్తర్వులు హైడ్రా వ్యవస్థ పనితీరుతో పాటు కోర్టు ఆదేశాల అమలుపై ప్రభుత్వ వైఖరిపై చర్చకు దారితీసే అవకాశముంది.

# అర్ధాకలితో ఏ బిడ్డా బడికి వెళ్లొద్దు

మొదటి పేజీ తరువాయి



వెనుకబడిన వర్గాలు సహా రాష్ట్ర ప్రజలందరిపై ప్రభుత్వం పెట్టుబడి పెడుతోందని.. ఇవి వారు ఆర్థికంగా, సామాజికంగా ముందుకెళ్లేందుకు దోహదం చేస్తాయని చెప్పారు. ఖమ్మం జిల్లా మధిరలోని మార్కెట్ ఆవరణలో ఏర్పాటుచేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ సెంటర్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల విద్యార్థులకు అల్పాహార పథకాన్ని ప్రారంభించి పిల్లలతో కలిసి టిఫిన్ చేశాక మాట్లాడారు.

**పిల్లల మానసిక, శారీరక వికాసం కోసం...**

రాష్ట్రంలో పుట్టిన ఏ బిడ్డ కూడా అర్ధాకలితో పాఠశాలకు వెళ్లకూడదన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని భట్టి తెలిపారు. విద్యార్థుల భవిష్యత్‌నే రాష్ట్ర భవిష్యత్‌గా భావిస్తూ ఆర్థిక ఇబ్బందులున్నా పిల్లల శారీరక, మానసిక వికాసం కోసం ఉదయమే రుచికరమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు అల్పాహార పథకానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. ఈ పథకాన్ని మధిర నియోజకవర్గంలో ప్రారంభించగా.. దశల వారీగా విస్తరిస్తామని తెలిపారు. సాధారణంగా ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లలకు టిఫిన్ కట్టడమే తల్లిదండ్రులకు కష్టంగా మారిన ఈ రోజుల్లో, ప్రభుత్వ పాఠశాలల్లోని 20 లక్షల మంది, రెసిడెన్షియల్ స్కూళ్లలోని 7 లక్షల మంది కలిపి 27 లక్షల మందికి ఒకే సమయానికి వేడివేడి అల్పాహారం అందించడం దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన అంశమని తెలిపారు. హరేకృష్ణ మిషన్ భాగస్వామ్యంతో పకడ్బందీగా, శుభ్రమైన వాతావరణంలో మెకనైజ్డ్ కిచెన్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ అధ్యక్షుడు సత్య గౌరచంద దాస ప్రభూజీ, సీఈఓ కౌంతేయ స్వామీజీ, ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్‌రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**ఓటు హక్కు పోతే పౌరసత్వానికి ముప్పు**

రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటు హక్కును పరిరక్షించడమే ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలుస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మధిర మండలం మాటూరుపేటలో ఆయన పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు(బీఎల్ఏలు), వారి కుటుంబ సభ్యులతో సమావేశమయ్యారు. దేశవ్యాప్తంగా ఇతర రాజకీయ పార్టీలకు చెందిన ఓటర్ల పేర్లను కృత్రిమ మేధ ఆధారంగా గుర్తించి తొలగించే కుట్రలు జరుగుతున్నా యని భట్టి ఆరోపించారు. బీజేపీ నేతృత్వంలో ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ తరహా చర్యల ద్వారా రాజకీయ లబ్ధి పొందారని విమర్శించారు. ఓటు హక్కు కోల్పోతే భవిష్యత్తులో రేషన్ కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హతలు, చివరికి దేశ పౌరసత్వం కూడా ప్రశ్నార్థకమయ్యే పరిస్థితి తలెత్తవచ్చని హెచ్చరించారు.



# లోక్‌సభలో పేపర్‌లీకేజీల బిల్లు

మొదటి పేజీ తరువాయి

మోదీ సర్కార్ సోమవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. ప్రభుత్వ పరీక్షలు(అక్రమ పద్ధతుల నివారణ) సవరణ బిల్లు,2026ను ప్రధానికార్యాలయానికి సహాయ మంత్రి అయిన జితేంద్ర సింగ్ సోమవారం లోక్‌సభలో విపక్షాల నిరసనల మధ్యే ప్రవేశపెట్టారు. బిల్లు ప్రతిపాదించేముందు నిబంధనల ప్రకారం సీనియర్ విపక్ష సభ్యులైన సౌగతా రాయ్(టీఎంసీ), మనీశ్ తివారీ(కాంగ్రెస్), ఎన్‌కే ప్రేమచంద్రన్(ఆర్ఎస్పీ)లను బిల్లుపై మాట్లాడాల్సిందిగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కోరారు. దానికి వాళ్లు ముందుకురాకపోవడంతో ఇక బిల్లును ప్రవేశపెట్టాలని సహాయమంత్రి జితేంద్రను స్పీకర్ కోరడంతో ఆయన బిల్లును సభముందుకు తెచ్చారు. వెంటనే స్పీకర్ మాట్లాడారు. "ప్రభుత్వ పరీక్షలను పటిష్టంగా నిర్వహించేందుకు తెస్తున్న బిల్లు ఇది. మీరు నినాదాలు ఆపేసి బిల్లుపై చర్చలో పాల్గొంటే బాగుంటుంది. చర్చ వేళ మీరు ఇచ్చే సూచనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోనుంది" అని స్పీకర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం, దాని ఏజెన్సీలు నిర్వహించే పబ్లిక్ ఎగ్జామ్‌లో అవకతవకలకు పాల్పడే వాళ్లను ప్రత్యేక చట్టాల కింద శిక్షించేందుకు మోదీ సర్కార్ 2024లో పబ్లిక్ ఎగ్జామ్(ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) చట్టం తెచ్చింది. యూపీఎస్సీ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వేస్, బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ పరీక్షలు, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఇతర ప్రభుత్వ సంస్థలు చేపట్టే పరీక్షల పేపర్లను లీక్‌చేసే వాళ్లను, ముఠాలను ఈ చట్టనిబంధనల కింద శిక్షిస్తున్నారు. తాజాగా నీట్ లీకేజీ ఉదంతం, విద్యామంత్రిగా ధర్మేంద్ర రాజీనామా డిమాండ్లు, విద్యార్థి నిరసనోద్యమంలో మోదీ సర్కార్ చట్టసవరణ చేస్తూ కొత్త బిల్లును తేవడం తెల్సిందే.

## కాళేశ్వరంపై ఉద్దేశపూర్వక రాజకీయాలు

మొదటి పేజీ తరువాయి

ఐటీ ఉద్యోగాలు పెరుగుతాయని తెలిపారు. కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు రెండున్నరేళ్లుగా నిలిచిపోయాయని కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్--కరీంనగర్ రైల్వే మార్గం విద్యుద్దీకరణతోపాటు మిడ్ మానేరు వద్ద రైల్వే కమ్ రోడ్ బ్రిడ్జి నిర్మాణాన్ని కేంద్రాన్ని కోరనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ సాధించిన విజయం తెలంగాణ యువత ప్రతిభను ప్రపంచానికి చాటిందని కేటీఆర్ అన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్, బీజేపీ మధ్య అంతర్గత అవగాహన ఉందని, అర్ధరాత్రి వేళల్లో కాంగ్రెస్ నేతలు బీజేపీ నాయకులతో రహస్యంగా సమావే శాలు నిర్వహిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో ఈడీ సోదాలు జరిగినా వివరాలు బయటకు రాకపో వడం అనుమానాలకు తావిస్తోందన్నారు. అక్కడ దొరికిన నగదును లెక్కించడానికి మిషన్లు కూడా సరిపోవట్లేదంటూ వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు.

# పీకేఓసీ సింగరేణికే ఇవ్వాలి

హైదరాబాద్, జూలై 27 (ప్రజాతీర్పు)

ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ సైడ్ ఎక్స్‌టెన్షన్ సింరేణికి రావాలనేదే తమ తాపత్రయమని, ఈ టెండర్ల నుంచి జెన్‌కో వెనక్కు తగ్గి సింగరేణికి ఇచ్చేలా చొరవ తీసుకోవాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన పబ్లిక్ పరీక్షల అక్రమాల నిరోధక బిలు-2026కు ప్రతిపక్షం సహకరించడం లేదని విమర్శించారు. దేశం ఏమైనా పర్వాలేదు, మోదీని గద్దె దించి నెహ్రూ కుటుంబాన్ని ఎక్కించాలనే అహంకారం కాంగ్రెస్‌దని మండిపడ్డారు. తన హయాంలో పేపర్ లీకేజీలకు బాధ్యత వహిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేస్తారా? అని ప్రశ్నిం చారు. సోమవారం ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణిని బంగారు బాతుగా మార్చుకున్నాయని, పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ కొత్త బ్లాకులు తీసుకోకుండా.. వచ్చే ఆదాయానికి గండికొ ట్టిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా సింగరేణి పరిస్థితి ఏమా త్రం మెరుగుపడలేదన్నారు. ఈ రెండు పార్టీల పాపం కారణంగా సింగరేణికి రూ.54 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయని, దేశంలో ఏ ప్రభుత్వరంగ సంస్థకూ ఇంతపెద్ద ఎత్తున బకాయిలు లేవన్నారు. బోర్డ్ ఫర్ ఇండస్ట్రియల్ అండ్ ఫైనాన్షియల్ రీకన్స్ట్రక్షన్‌లో కూరుకుపోయిన సింగరేణికి వాజ్‌పేయి ప్రభుత్వం రూ.684 కోట్ల అప్పుపై మారటోరియం విధించిందని, సింగరేణి అభివృద్ధికి అదనంగా రూ.525 కోట్ల ఆర్థిక సహకారం అందించిందన్నారు. 2014లో కేసీఆర్ మొండి వైఖరితో సింగరేణి వ్యతిరేక విధానాలను అవలంబించి, కేసీఆర్ ప్రభుత్వం నాడు వేలంలో పాల్గొనలేదని గుర్తు చేశారు. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్‌ను 2015లో సింగరేణికి విద్యుదుత్పత్తి కోసం మోదీ సర్కారు కేటాయించిందలిచినా కేసీఆర్ ఏమాత్రం దీన్ని పట్టించుకోలేదని, ఒడిశా ముఖ్యమంత్రితో కనీసం మాట్లాడలేదని విమర్శించారు. ఒడిశాలో బీజేపీ అధికారంలోకి వచ్చాక అన్ని అనుమతులు ఇప్పించి 2024లో ప్రొడక్షన్ ప్రారంభించుకున్నామని వెల్లడించారు. దీనిపై మంత్రులు గొడవపడి నైని బ్లాక్ విషయంలో రోడ్డుకెక్కిన సంగతి తెలిసిందే అన్నారు. తాడిచెర్ల -2 బొగ్గు బ్లాక్ కేటాయింపులో ఉన్న న్యాయపరమైన అంశాలను పరిష్కరించి సింగరేణికి వచ్చేలా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుందని గుర్తు చేశారు. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సమీపంలోని పీకేఓసీ (ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్) -డిప్ ఎక్స్‌టెన్షన్‌ను వేలం ప్రక్రియలో అందుబాటులోకి తీసుకొచ్చామని, ఈ బ్లాక్ కూడా సింగరేణికే వచ్చేలా టెండర్లు వేయాలని కార్మిక సంఘాలు కూడా కోరాయన్నారు. తెలంగాణ జెన్‌కో సింగరేణికి పోటీగా టెండర్‌లో పాల్గొన్నదన్నారు. తెలంగాణ జెన్‌కోకు గతంలో తాడిచర్ల-1 క్యాప్టివ్ మైన్‌ను కేటాయిస్తే.. దీన్ని సింగరేణికి ఇవ్వకుండా ప్రైవేటు వ్యక్తులకు బాధ్యతలు అప్పగించిందన్నారు. పీకేవోసీ కూడా సింగరేణికి రావాలనేదే తమ తాపత్రయమని, ఈ టెండర్లనుంచి జెన్‌కో వెనక్కు తగ్గి దీన్ని సింగరేణికి ఇచ్చేలా చొరవతీసుకోవాలని కోరారు. నైని, తాడిచర్ల 2, పీకేవోసీ బ్లాక్‌ల ద్వారా దాదాపు 6,500 మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని, సుమారు 830 మిలియన్ టన్నుల బొగ్గు సింగరేణికి ఉత్పత్తి అవుతుందన్నారు. వీటి ద్వారా రూ. లక్షా 95వేల కోట్ల టర్నోవర్ సింగరేణికి వస్తుందన్నారు. 'రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపు 40వేల కోట్ల లాభం వస్తుందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని సింగరేణికి ఈ బ్లాక్ కట్టబెట్టాలని, ఈ బ్లాక్ జెన్‌కోకు వెళ్లకుండా నిర్ణయం తీసుకోవాలని రేపు ముఖ్యమంత్రికి ఉత్తరం రాస్తానని' చెప్పారు.

# హైడ్రాను బ్యాన్ చేయాలి

మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేసింది రేవంత్‌రెడ్డేనని, అధికారాన్ని పావులా వాడుకున్నారని ధ్వజమెత్తారు. దీనికి పూర్తి బాధ్యత రేవంత్‌రెడ్డినే వహించాలన్నారు. 'హిట్లర్ స్ఫూర్తితో హైడ్రా తెచ్చాం అని రేవంత్ గొప్పగా చెప్పుకున్నారు. ఇప్పటికీ 63 సార్లు కన్టెంప్ట్ ఎదుర్కున్నారు రంగనాథ్. హైడ్రా కేవలం పేదల ఇండ్లు కూల్చడానికి ఉంది.. పెద్దల జోలికి పోవట్లేదు. అసలు హైడ్రాను బ్యాన్ చేయాలి' అని డిమాండ్ చేశారు రాంచందర్‌రావు.

## శాంతియుత నిరసన రాజ్యాంగపరమైన హక్కు

మొదటి పేజీ తరువాయి

బలప్రయోగానికి వీల్లేదు' అంటూ ఢిల్లీ పోలీసులను సుప్రీంకోర్టు తీవ్రస్వరంతో మందలించింది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఈనెల 20న విద్యార్థులు, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు చేపట్టిన 'చలో పార్లమెంట్' నిరసన కార్యక్రమంలో జరిగిన లాఠీచార్జి, పెల్లెట్ గన్స్, బాష్పవాయు గోళాల ప్రయోగంపై స్వతంత్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పింది. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి బాధ్య త వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో నిరసన వ్యక్తం చేస్తున్న ఆందోళనకారులపై జరిగిన బలప్రయోగంపై స్వతంత్ర విచారణ చేపట్టాలని కోరుతూ పలువురు అత్యున్నతన్యాయ స్థానాన్ని ఆశ్రయించారు. పిటిషన్లపై సోమవారం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వీ మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫు అడ్వొకేట్లు తమ వాదనలు వినిపిస్తూ.. నిరసన సమయంలో సాదాసీదా దుస్తులు (సివిల్ డ్రెస్) ధరించిన పోలీసులు, భద్రతా బలగాల మోహరింపును నిషేధించాలని కోరారు. పౌరుల భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా ప్రభుత్వ వ్యవస్థలు పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ అంశంపై అత్యున్నత న్యాయస్థానం నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని కోరారు. గతంలో డీకే బసు వర్సెస్ పశ్చిమ బంగాల్ ప్రభుత్వ కేసులో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు ప్రకారం.. అధికారిక గుర్తింపు కార్డులు లేకుండా పోలీసులు సాధారణ దుస్తుల్లో విధులు నిర్వర్తించడం చట్టవిరుద్ధమని గుర్తుచేశారు. విద్యార్థులపై బలప్రయోగంపై విచారణకు ఒక విశ్రాంత సుప్రీం కోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ప్రత్యేక విచారణ బృందం (సిట్) లేదా జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. మహిళా ఆందోళనకారులపై భౌతికదాడులకు పాల్పడిన పోలీసు అధికారులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, వారిని సస్పెండ్ చేయాలని విన్నవించారు. సీసీ టీవీ ఫుటేజీ, వీడియో రికార్డింగ్స్ వంటి ఎలక్ట్రానిక్ సాక్ష్యాలను భద్రపరిచేలా చూడాలని కోరారు. క్షతగాత్రులైన నిరసనకారులకు కేంద్రం నష్టపరిహారం చెల్లించేలా ఆదేశాలివ్వాలని అభ్యర్థించారు.

**నీలేకని కమిటీ నివేదిక తర్వాత స్పందిస్తాం: సీజేఐ**

పిటిషనర్ల తరఫు వాదనలు విన్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ.. 'దేశంలో ఎవరైనా ఎక్కడైనా శాంతియుతంగా నిరసన తెలుపవచ్చు. నిరసన తెలపడం రాజ్యాంగపరమైన హక్కు. ఒకవేళ ఎవరైనా అసాంఘిక శక్తులు చట్టాన్ని ఉల్లంఘిస్తే మాత్రం చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందే. కానీ, కేవలం నిరసన చేస్తున్నారన్న కారణంతో ఆందోళకారులపై బలప్రయోగం తగదు' అని ఢిల్లీ పోలీసులను మందలించారు. అలాగే, దేశంలో నిరసన కార్యక్రమాలను నియంత్రించేందుకు పోలీసు, భద్రతా బలగాలు అనుసరించాల్సిన మార్గదర్శకాలు, ప్రోటోకాల్ అమలు అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. నిరసన సమయంలో విధులు నిర్వర్తిసూ గాయపడిన పోలీసు సిబ్బంది భద్రతపైనా ఆందోళన వ్యక్తం చేశారు. నిరసనల సమయంలో గాయపడిన పోలీసు సిబ్బంది కుటుంబాల ప్రతినిధులు సైతం ఈ విచారణలో భాగస్వాములయ్యేందుకు అనుమతించారు. అలాగే, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) నిర్వహించే పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీని నివారణ, ఆన్‌లైన్ పరీక్ష విధానం అమలుపై కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి టాస్క్‌ఫోర్స్ అంశాన్ని ప్రస్తావించింది. నందన్ నీలేకని నేతృత్వంలోని కమిటీ ఆన్‌లైన్ పరీక్షా విధానంపై ఎలాంటి సూచనలు చేస్తుందో వేచి చూద్దామని తెలిపారు. కమిటీ నివేదికను బట్టి, తాము స్పందిస్తామని స్పష్టం చేశారు.

**విద్రోహ శక్తులపై చర్యలు అవసరం: జస్టిస్ బాగ్చీ**

'చల్ పార్లమెంట్' నిరసన సమయంలో పోలీసులపై జరిగిన దాడిపై జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి స్పందిస్తూ.. నిరసన సమయంలో పోలీసులపై ఆకతాయిలు దాడి చేయ డంపై ఆందోళన వ్యక్తం చేశారు. విధులు నిర్వర్తించే సమయంలో పోలీసులకు తగిన రక్షణ పరికరాలు, హెల్మెట్లు ఎందుకు ఇవ్వలేదని, ఈ అంశంపై ప్రభుత్వాలు వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అలాగే, నిరసన కార్యక్రమాల్లోకి చొరబడి, విధ్వంసం సృష్టించే విద్రోహ శక్తులపై కఠిన చర్యలు తీసుకునే అధికారాలు ప్రభుత్వ యంత్రాంగానికి ఉండాలని నొక్కి చెప్పారు. ప్రాణం ఎంతో విలువైందని, నిరసన కార్యక్రమాలు చేపట్టే సమయంలో ప్రతి నిరసనకారుడూ స్వీయ క్రమశిక్షణ పాటించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అనంతరం ఈ పిటిషన్లపై విచారణను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు త్రిసభ్య ధర్మాసనం ప్రకటించింది.

# సమన్వయం లేదు.. కలహాలు పెరిగాయి

న్యూఢిల్లీ, జూలై 27 (ప్రజాతీర్పు)



రాష్ట్ర పార్టీలో పెరుగుతున్న అసంతృప్తి జ్వాలలు, అంతర్గత పోరుపై కాంగ్రెస్ అధిష్టానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రభుత్వం, పార్టీ మధ్య సమన్వయం కొరవడటం.. జిల్లాల్లో మంత్రుల ఏకఛత్రాధిపత్యం.. ఎమ్మెల్యేల నియోజకవర్గాల స్థాయి అభివృద్ధి పనుల్లో జాప్యంపై వరుసగా వస్తున్న ఫిర్యాదులపై రాష్ట్ర నాయకత్వాన్ని గట్టిగా ప్రశ్నించినట్లు సమాచారం. కొన్ని నెలలుగా జిల్లాల స్థాయి నుంచి రాష్ట్ర నాయకత్వం వరకు చోటుచేసుకుంటున్న పరిణామాలను పరిశీలించిన కాంగ్రెస్ హైకమాండ్, ప్రభుత్వం--పార్టీ మధ్య సమన్వయం గాడి తప్పుతోందనే అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జితో జరిగిన సమావేశంలో పార్టీ వ్యవహారాలపై స్పష్టమైన హెచ్చరికలు చేసినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. రాష్ట్ర పరిస్థితులు, ప్రభుత్వ పనితీరు సహా భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు ఢిల్లీకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సోమవారం పార్టీ సంస్థాగత వ్యవహారాల ఇంచార్జి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో పార్టీ, ప్రభుత్వ పరిస్థితి, సంస్థాగత వ్యవహారాల, ఎస్ఐఆర్ కొనసాగుతున్న తీరుపై రెండు గంటలపాటు చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రం నుంచి తెప్పించుకున్న నివేదికలు, ఇంచార్జిలు ఇచ్చిన నివేదికలపై అధిష్టాన పెద్దలు సమీక్షించారు. ప్రభుత్వ నిర్ణయాలు పార్టీ శ్రేణులకు చేరడం లేదని, పార్టీ నుంచి వచ్చే అభిప్రాయాలు ప్రభుత్వానికి వెళ్లడం లేదని, మంత్రులు--ఎమ్మెల్యేల మధ్య సమన్వయం కొరవడిందని వచ్చిన నివేదికలపై గట్టిగానే చర్చ జరిగినట్లు సమాచారం. చాలామంది మంత్రులు తమ తమ శాఖలు, నియోజకవర్గాలకే పరిమితమవుతున్నారని, జిల్లాల వారీగా పార్టీని సమన్వయం చేసే బాధ్యత కనిపించడం లేదన్న అభిప్రాయాన్ని పార్టీ పెద్దలు వ్యక్తం చేసినట్లు తెలిసింది. ముఖ్యంగా మంత్రులు సొంత నియోజకవర్గాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ, నిధుల కేటాయింపుల్లోనూ వారికి ప్రాధాన్యమిచ్చుకుంటూ జిల్లా ఎమ్మెల్యేలను పట్టించుకోవడం లేదన్న ఫిర్యాదులు అందాయని రాష్ట్ర నేతల దృష్టికి తెచ్చినట్లు తెలిసింది. మంత్రుల స్థాయిలోనూ, కార్పొరేషన్ పదవుల్లో ఉన్న నేతలు తమ సొంత అజెండా, సొంత ఇమేజ్‌ను పెంచుకునే ప్రయత్నాలు తప్ప, పార్టీ ఇమేజ్‌కు పెద్దగా దోహదం చేయడం లేదన్న అంశంపై ప్రశ్నించినట్లు సమాచారం. ఈ సందర్భంగానే ఎస్ఐఆర్ ప్రక్రియలో మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతల భాగస్వామ్యం కొరవడిందన్న అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది.

**షబ్బీర్..సామేల్..డీసీసీల వ్యవహారాలపై ప్రశ్నలు**

తమకు అందించిన నివేదికల్లోని అంశాలను ప్రస్తావిస్తూ కేసీ వేణుగోపాల్ రాష్ట్ర నేతల నుంచి వివరణ కోరినట్లు తెలిసింది. ముఖ్యంగా యాదాద్రి దేవస్థాన పాలకమండలి ఎంపికలో జిల్లా నేతల అభిప్రాయాలను కోరకపోవడం, జిల్లా నేతలను విస్మరించారని ఫిర్యాదులు రావడం, పీసీసీని లక్ష్యంగా చేసుకుంటూ సీనియర్ నేత షబ్బీర్ అలీ వ్యాఖ్యలు చేయడం, యూత్ కాంగ్రెస్ నేత వ్యవహారంలో జరిగిన వివాదం, ఇటీవల తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చుట్టూ జరిగిన పరిణామాలు, ఆయన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తీవ్రంగా స్పందించడం వంటి అంశాలను ప్రస్తావిస్తూ పలు ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. మండల కమిటీల ఏర్పాటు, ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులకు ప్రాధాన్యం కల్పిస్తున్నారన్న ఆరోపణలతో అనేక జిల్లాల నుంచి వచ్చిన ఫిర్యాదులపైనా మాట్లాడినట్లు తెలిసింది. అభివృద్ధి నిధుల కేటాయింపు, అధికార యంత్రాంగం స్పందన, స్థానిక సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యేల సూచనలకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదని కొందరు అధికార పార్టీ ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేసిన అంశాలపైనా అధిష్టానం దృష్టి సారించినట్లు సమాచారం.

**రంగంలోకి హైకమాండ్**

రాష్ట్ర పరిస్థితిని గాడిన పెట్టేందుకు హైకమాండ్ రంగంలోకి దింగింది. పార్టీ సమన్వయాన్ని కాపాడే క్రమంలో మొదటి అడుగుగా బుధవారం ఢిల్లీలో పార్టీ పీసీసీ సమన్వయ కమిటీ భేటీని నిర్వహించాలని నిర్ణయించింది. దీంతోపాటే.. మీనాక్షికి పార్టీ--ప్రభుత్వ సమన్వయాన్ని బలోపేతం చేసే బాధ్యతలను అప్పగించినట్లు సమాచారం. జిల్లాల వారీగా నేతలతో సమావేశాలు నిర్వహించడం, విభేదాలను అంతర్గతంగానే పరిష్కరించడం, బహిరంగ విమర్శలకు అవకాశం ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని అధిష్టానం సూచించినట్లు తెలుస్తోంది. పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరించే నేతలపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికీ వెనుకాడబోమని స్పష్టమైన కేతాలు ఇచ్చినట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. సీనియర్ నేతల విషయంలో అవసరమైతే హైకమాండ్ నేరుగా జోక్యం చేసుకుంటుందని, ఏఐసీసీ పరిశీలకులను పంపి అవసరమైన చర్యలకు దిగుతామనే సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం.

# ఇది కాలం తెచ్చిన కరువు కాదు రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు

## తొలి జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 27.**



జిల్లాలోని రైతులు యూరియా డి ఏ పి మరియు ఇతర ఎరువులు అధిక ధరలకు బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్న సందర్భంగా సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ గారికి బి ఆర్ ఎస్ నాయకులు మరియు రైతులతో కలిసి వినతి పత్రం ఇచ్చిన జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈ ఏడాది ఏల్నినో ప్రభావంతో వర్షాలు ఆలస్యంగా పడటం, వర్షపాతం అస్థిరంగా ఉండటం వల్ల రైతులు ఇప్పటికే తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఎప్పుడు వర్షం పడుతుందో, పంట ఎలా ఉంటుందో తెలియని పరిస్థితిలో రైతు ధైర్యం చేసి సాగు ప్రారంభిస్తున్నాడు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో రైతులకు ప్రభుత్వం అండగా నిలవాల్సింది పోయి, యూరియా, డీఏపీ ఎరువులు ప్రభుత్వ నిర్ణయించిన ధరలకు అందకుండా, బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయించడం అత్యంత దుర్మార్గం. ఒకవైపు ఏల్నినో ప్రభావంతో ప్రకృతి రైతును పరీక్షిస్తుంటే, మరోవైపు ప్రభుత్వ నిర్లక్ష్యం, బ్లాక్ మార్కెట్ మాఫియా రైతును ఆర్థికంగా దెబ్బతీస్తున్నాయి. ఇది రైతుపై జరుగుతున్న ద్వంద్వ దాడి. పంటను కాపాడుకోవాలనే ఆత్రంతో రైతు ఎంత ధర చెప్పినా ఎరువులు కొనాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ బలహీనతను కొందరు అక్రమ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే. ఏల్నినో ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ఇదేనా మీ అండ...? ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఎరువులు ఎందుకు అందడం లేదు?బ్లాక్ మార్కెట్‌ను అరికట్టడంలో ప్రభుత్వం ఎందుకు విఫలమైంది అని ప్రశ్నించారు...? రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల దుకాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్న డీలర్ల లైసెన్సులను రద్దు చేయాలి అని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎరువుల ధరల నియంత్రణలో విఫలమైంది. సబ్సిడీ విధానం రైతుకు ఉపశమనం కలిగించేలా కాకుండా, మార్కెట్‌లో ధరల భారం రైతుపైనే పడే పరిస్థితి తీసుకొచ్చింది. రైతు చెల్లించే ధర పెరుగుతుంటే, కేంద్రం మాత్రం ప్రకటనలతో సరిపెడుతోంది. ఏల్నినోతో ప్రకృతి రైతును పరీక్షిస్తుంటే, బీజేపీ విధానాలు రైతు ఖర్చులను పెంచుతున్నాయి; రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం బ్లాక్ మార్కెట్‌కు అండగా మారుతోంది. ఇది రైతుపై ద్వంద్వ దాడి అని అన్నారు. యూరియా, డీఏపీ ఎరువులు ఎమ్మార్పీకే అందేలా కేంద్రం--రాష్ట్రం సంయుక్త పర్యవేక్షణ ఏర్పాటు చేయాలి అని అన్నారు. రైతు చెమటతో దేశం నిలబడుతోంది. రైతును దోచుకునే బ్లాక్ మార్కెట్ ముఠాలను, వాటిని అడ్డుకోలేని బీజేపీ కేంద్ర ప్రభుత్వాన్ని, నిర్లక్ష్యంగా చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వా వికారిని రైతుల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రైతులకు ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే ఎరువులు అందేలా కఠిన చర్యలు తీసుకోవాలి. ఏల్నినో ప్రభావంతో నష్టపోయే రైతులకు ప్రత్యేక సహాయ చర్యలు ప్రకటించాలి. ఏల్నినోతో ప్రకృతి రైతును ఇబ్బంది పెడితే, ప్రభుత్వ వైఫల్యం రైతును మరింత కష్టాల్లోకి నెడుతోంది. రైతు చెమటను దోచుకునే బ్లాక్ మార్కెట్ ముఠాలపై వెంటనే చర్యలు తీసుకోకపోతే, రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అయిల్నేని ఆనంద్ రావు తుమ్మ గంగాధర్ తేలు రాజు నాయకులు ఎల్లా రాజన్న నాడెం శంకర్ జక్కుల తిరుపతి బక్కశెట్టి అంజన్న ఆదిరెడ్డి రామకిషన్ ధర్మయ్య గంగారెడ్డి చిరంజీవి బాలే చందు మోహన్ భాస్కర్ నాయక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

## కలెక్టర్ గరిమ అగ్రవాల్

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) జూలై 27:**

ప్రజావాణికి 162 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 7 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 1 దరఖాస్తు రాగా, సంబంధిత శాఖ అధికారికి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్ఓ జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో..

- కాంపల్లి రైతు వేదికలో మూడు రోజుల విత్తన మేళా ప్రారంభం...
- విత్తన మేళా ను ప్రారంభించిన మండల వ్యవసాయ అధికారి ఛాయరాజ్...

**కురవి/సీరోలు జులై 27(ప్రజా తీర్పు విలేఖరి)**

ఉమ్మడి కురవి మండలంలోని సీరోలు మండల పరిధిలోని కాంపల్లి రైతు వేదికలో విత్తన మేళా ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక గ్రామ సర్పంచ్ రేపాల యల్లమ్మ - వీరన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ ఈ ఓ భరత్, రమేష్ , సురేష్, వ్యవసాయ శాఖ సిబ్బంది, కొప్పుల వెంకటరెడ్డి,రమేష్,మైసమ్మరైతులు హాజరయ్యారు. సీరోలు మండల వ్యవసాయ అధికారి ఛాయరాజ్ మాట్లాడుతూ:..ప్రస్తుత ఎల్‌నినో సంవత్సరంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పప్పు ధాన్యాలు మరియు కూరగాయల పంటల ప్రాముఖ్యతను వివరించారు. తక్కువ నీటితో సాగు చేయడానికి అనుకూలమైన పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. రైతులు ఈ విత్తన మేళాను సద్వినియోగం చేసుకొని నాణ్యమైన విత్తనాలను పొందాలని,అదే సమయంలో పంటల సాగు యాజమాన్యం మరియు వర్షాభావ పరిస్థితుల్లో పాటించాల్సిన శాస్త్రీయ సూచనలపై అవగాహన పొందాలని కోరారు.



# జగిత్యాల జిల్లా తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో మాస్టర్ తైక్వాండో క్లబ్ ప్లేయర్ల సత్తా

## 25 గోల్డ్, 10 సిల్వర్, 18 బ్రాంజ్ మెడల్స్‌తో రికార్డు

**కోరుట్ల జూలై 27 (ప్రజాతీర్పు)**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని విరూపాక్షి గార్డెన్‌లో ఆదివారం (జూలై 26) జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో మాస్టర్ తైక్వాండో క్లబ్ కోరుట్ల, మెట్‌పల్లికి చెందిన క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో మాస్టర్ తైక్వాండో క్లబ్‌కు చెందిన 53 మంది విద్యార్థులు పాల్గొని మొత్తం 53 పతకాలు సాధించారు. ఇందులో 25 బంగారు పతకాలు, 10 వెండి పతకాలు, 18 కాంస్య పతకాలు సాధించి జిల్లాలోనే అత్యధిక పతకాలు సాధించిన క్లబ్‌గా రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా మాస్టర్ తైక్వాండో క్లబ్ వ్యవస్థాపకులు, తైక్వాండో కోచ్, నేషనల్ రిఫరీ, జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ నావనంది రమేష్ మాట్లాడుతూ.. క్లబ్ క్రీడాకారులు వరుస విజయాలతో తమ ప్రతిభను చాటుతూ, గత రికార్డులను తామే తిరగరాస్తున్నారని అన్నారు. ఆగస్టులో జరగనున్న రాష్ట్ర స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్‌కు మాస్టర్ తైక్వాండో క్లబ్ నుంచి 35 మంది ప్లేయర్లు అర్హత సాధించడం సంతోషంగా ఉందన్నారు. విజేత క్రీడాకారులను జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ చైర్మన్ మంచాల కృష్ణ, అధ్యక్షుడు కోల గంగారావు మాస్టర్, జనరల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ మాస్టర్ జి. సంతోష్ కుమార్ అభినందించారు. కార్యక్రమంలో కోచ్‌లు పోగుల అమిత్యా, సుమ తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు మనందరి బాధ్యత

**పటాన్ చేరు జూలై 27 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ కేంద్రంలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి అర్హులైన ఓటర్ తమ ఓటును తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలని తెలిపారు అందులో భాగంగా పటాన్ చెరువు కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆదేశాల మేరకు జిన్నారం మున్సిపల్ కేంద్రంలో బి ఎల్ ఏ యనగండ్ల నరేందర్ 36, 37, 38, బూత్ లలో బి ఎల్ ఓ అధికారులతో కలిసి ఎస్ ఐ ఆర్ ఫామ్ లను నింపించడం జరిగింది బూత్ లెవల్ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్క ఓటర్ సద్వినియోగం చేసుకోవాలని ఓటర్ జాబితాలో మీ పేరును పొందుపరచుకునే విధంగా బి ఎల్ ఓ అధికారులకు సహకరించాలని తెలిపారు. ప్రతి ఓటరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు మనమందరం బాధ్యతగా వ్యవహరిద్దాం ప్రజాస్వామ్యం కాపాడుదాం. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఆఫీసర్లు అధికారులు ఓటర్లు పాల్గొన్నారు





# మెకానిక్ లు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన పెంచుకోవాలి

**కరీంనగర్, జూలై 28(ప్రజాతీర్పు ప్రతినిధి):**

మెకానిక్ లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ట్రాఫిక్ ౦ఉ లు ఏ సురేష్, బీ రామ్మూర్తి సూచించారు. సోమవారం నగరం లో నిర్వహించిన అల్ టూ వీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి వీరు హాజరై పలు సూచనలు చేశారు. నేటి సమాజం లో ప్రజలు ట్రాఫిక్ సమస్య లతో సతమతమౌతున్నారని, హెల్మెట్ ధరించకుండా, నెంబర్ ప్లేట్ లేకుండా ప్రయాణిస్తున్నారని, దీంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మరో అతిథి హచ్ ఆయిల్ కంపెనీ ఏఎస్ఎం సునీల్ కుమార్ మాట్లాడుతూ మెకానిక్ లు అందరికి గ్రూప్ ఇన్సూరెన్స్ చేయిస్తానని హామీ ఇవ్వడమే కాకుండా బహుమతులు అందజేశారు. మరో అతిథి ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ మహేష్ మాట్లాడుతూ మెకానిక్ లు ఐడి కార్డు తో తమ వద్దకు వస్తే ఫీజులో రాయితీ ఇస్తానని చెప్పారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ మాసం గణేష్, లీగల్ అడ్వైజర్ లుక్క రాజేశం, సభ నిర్వాహకులు వై ఎస్ శర్మ, సొసైటీ అధ్యక్షులు శ్రీనివాసా చారి, కార్యదర్శి బాకం ఆంజనేయులు, మచిలీపట్నం అధ్యక్షులు సుబ్బారావు, న్యాయవాదులు, స్పాన్సర్లు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# చలో ఇందిరా పార్క్ ఆగస్టు 1న

## ధర్నా పోస్టర్ ఆవిష్కరణ :-టిపియూఎస్

**(వంజరపు) ఎల్లం ప్రజాతీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) జూలై 27**

మెదక్ జిల్లా మాసాయిపేట్ మండల కేంద్రంలో చలో హైదరాబాద్ ఆగష్టు ఒకటి న ధర్నా పోస్టర్ ఆవిష్కరణ. మసాయి పేట్ మండల విద్యాధికారి మధుసూదన్ రావు మరియు మండల ఉపాధ్యాయులచే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మసాయిపేట్ లో ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలైన ఆరు పెండింగ్ డి ఎ లు, పి ఆర్ సి , హెల్త్ కార్డ్స్, పెండింగ్ బిల్లుల వంటి పలు దీర్ఘ కాళిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ, ప్రభుత్వ తీరుకు నిరసనగా ఆగష్టు ఒకటి న ఇందిరా పార్క్, లో ధర్నాకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పిలుపు నిచ్చిందని ఆ సంఘ భాద్యులు తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రంగారెడ్డి, భద్రయ్య, ఝాన్సీ లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలం లోని అన్ని పాఠశాల ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విత్తన మేళా - 2026ను ప్రారంభించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**(పానకంటి ఉపేందర్ రావు, ప్రజా తీర్పు టేకులపల్లి ) జులై 27**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహిస్తున్న "విత్తన మేళా"కార్యక్రమాన్నిముత్యాలంపాడు ఌ రోడ్డు రైతు వేదిక నందు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి విత్తన మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ రకాల విత్తనాల స్టాళ్లను పరిశీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎల్-నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచడంతో పాటు, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి విత్తనమేళాలనునిర్వహిస్తోందన్నారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ, తమ ప్రాంతానికి అనుకూలమైన పంటలను ఎంపిక చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు. రైతుల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఓ ఏ బాబురావు ఏ డి ఏ లాల్ చంద్ ఏ ఓ అన్నపూర్ణ ఏ ఇ ఓ లు, ముత్యాలంపాడు ఌ రోడ్డు సర్పంచ్ బానోత్ పూల బంతి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాన్ని పరామర్శించిన - రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట టౌన్ జులై 27 ప్రజా తీర్పు**

నర్సంపేట నియోజకవర్గం,నర్సంపేట పట్టణానికి చెందిన కందికొండ శ్రీను తండ్రి కొమురయ్య,బాబాయి నర్సయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకుని వారి మృతి పట్ల సంతాపం తెలిపి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన లిభారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా॥ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వారి వెంట పట్టణ కమిటీ,ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు,వివిధ మోర్చాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు...

# విద్యా ఫీజుల భారం తగ్గించాలి...

- జగిత్యాల నియోజకవర్గ
- ఇంచార్జి డా. బోగ శ్రావణి.

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 27.**



విద్యార్థులపై పెరుగుతున్న విద్యా ఫీజుల భారాన్ని తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువమోర్చా (బి జె వై ఎం) జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో "ఫీజుల బకాయి -- బిజెపి లడాయి" కార్యక్రమంలో యువమోర్చా అధ్యక్షులు ఇట్టేడి రాజు (శేఖర్ రెడ్డి) గారితో కలిసి పాల్గొన్న బిజెపి జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి రాష్ట్రంలోని ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేయడం వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా 15,000కు పైగా ఫ్రీ రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ విద్యార్థులు, అలాగే 40 లక్షల మంది విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేస్తున్న ఫీజుల సమస్యపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఉద్యమంలో భాగంగా విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను తెలియజేయడానికి ప్రత్యేకంగా ఞ= కోడ్ అందుబాటులో ఉంచామని తెలిపారు. అదేవిధంగా ం91-8239523455 నంబర్‌కు మిస్ కాల్ ఇచ్చి ఈ ఉద్యమానికి మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే ఫీజుల నియంత్రణ, పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్‌ల విడుదలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని బీజేపీ యువమోర్చా తెలంగాణ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, దిటి వెంకటేష్, ఆముద రాజు,పవన్ మరియు బీజేవైఎం జిల్లా మండల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సుడా చైర్మన్ పదవి మాదిగలకు కేటాయించాలి



### సామాజిక న్యాయం పాటించాలి

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూలై 27**

శాతవాహన పట్టణ అభివృద్ధి సంస్థ(సుడా) అధ్యక్ష పదవిని ఈసారి తమ సామాజిక వర్గానికి కేటాయించాలని మాదిగలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఈ పదవిని వెలమ సామాజిక వర్గానికి కేటాయిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. సామాజిక సమీకరణల దృష్ట్యా ఈసారి సుడా చైర్మన్ పదవిని మాదిగలకు కట్టబెట్టాలని వారు డిమాండ్ చేశారు.సోమవారం కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఎస్సి సెల్ జిల్లా విభాగం మాజీ కన్వీనర్ కనకం విద్యాసాగర్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోస్కి శంకర్

మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గానికి, పార్లమెంట్ ఎన్నికల్లో వెలమ సామాజిక వర్గానికి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు అవకాశం కల్పించిన కాంగ్రెస్ ఈసారి అనాధిగా పార్టీ వెంటే ఉంటున్న మాదిగ సామాజిక వర్గాన్ని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్ జిల్లాలో మాదిగ సామాజిక వర్గం గణనీయంగా ఉన్నప్పటికీ,ఆ స్థాయిలో రాజకీయ అధికారం, నామినేటెడ్ పదవులు, పాలన అవకాశాలు దక్కకపోవడం శోచనీయమని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో 60 వేలకు పైగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఉన్న విషయాన్ని వారు గుర్తు చేస్తూ, జనాభా దామాషా ప్రాతిపదికన వారికి రాజకీయ, పాలన పదవులు దక్కాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిపిన నామినేటెడ్ పోస్టుల భర్తీలో మాదిగ సామాజిక వర్గానికి సముచిత ప్రాధాన్యత దక్కలేదని పేర్కొన్నారు . శాసనసభ ఎన్నికల ముందు పేర్కొన్న చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం సామాజిక న్యాయాన్ని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కరీంనగర్ శాసనసభ నియోజకవర్గంలోనూ 57 వేలకు పైగా మాదిగ సామాజిక వర్గ ఓటర్లు ఉన్నందున, వారందరూ అనాదిగా కాంగ్రెస్ పార్టీ వెంటే నడుస్తున్నందునశాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పదవిని ఆ సామాజిక వర్గానికి చెందిన ఆసంపల్లి శ్రీనివాస్ కు కేటాయించాలని వారు కోరారు.తమది సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్న పార్టీ అని కాంగ్రెస్ జాతీయ నాయకత్వం పదేపదే ప్రకటిస్తున్నందునఆ సామాజిక న్యాయాన్ని అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. విలేకరుల సమావేశంలో భీమ్ ఆర్గనైజేషన్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ వాసాల శ్రీనివాస్ రావణ్ కొయ్యడ వినోద్ అనిల్ సురేష్ వాసాల మనోహర్ అనిల్ సతీష్ శంకరయ్య కొమ్ము బాబు మాతంగి విష్ణు రాజు కనకం కుమార్ గాలిపల్లి ప్రవీణ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సులానగర్ పీహెచ్ సి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**(పొనకంటి ఉపేందర్ రావు, టేకులపల్లి ప్రజాతీర్పు) జులై 27**

సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గ్రాఎజ)నుఎమ్మెల్యే ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన ఎమ్మెల్యే, అక్కడ చికిత్స పొందుతున్న రోగులను నేరుగా కలిసి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గర్భిణీలకు నాణ్యమైన వైద్య సేవలు, అవసరమైన పరీక్షలు, మందులు సకాలంలో అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు.రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా, ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా, ప్రేమపూర్వకంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంచే విధంగా పనిచేయాలని వైద్య సిబ్బందికి ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డా. కంచర్ల వెంకటేష్, స్థానిక సర్పంచ్ పూల్ బంతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

- ఎండపల్లి మండల వ్యవసాయాధికారి కమల్ల మహేష్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి)జూలై 27:**

ఎల్ ని నో ప్రభావం వల్ల వరికి బదులుగా ఆరుతడి పంటలపై రైతులంతా దృష్టి సారించాలని ఎండపల్లి మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్ సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని గొడిశెలపేట రైతు వేదికలో ఈనెల 27 నుండి 29 వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న సీడ్ మేళాను సోమవారం ప్రారంభించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలనే సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో నిర్వహిస్తున్న సీడ్ మేళాలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ మేళాలో కందులు, పెసర్లు, వివిధ రకాల కూరగాయల విత్తనాలు విక్రయానికి ప్రదర్శించబడ్డాయి. రైతులు తమ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని, వాటి సాగు విధానాలపై వ్యవసాయ అధికారులు సాంకేతిక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ వ్యవసాయ విస్తరణ అధికారులు బి.సందీప్, కె.మౌనిక, ఎస్ .లావణ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## రాజ్ కుమార్ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళ్లులు అర్పించిన - రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట టౌన్ జులై 27 ప్రజా తీర్పు**



నర్సంపేట నియోజకవర్గం, చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామానికి చెందిన బీజేపీ యువ నాయకులు అనుముల రాజ్ కుమార్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని రాజ్ కుమార్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన లిభారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా॥ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వారి వెంట మండల నాయకులు,సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, జిల్లా నాయకులు,వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.



## జమ్మికుంట డాక్టర్ సుంకరి యాదయ్యకు ఘన సన్మానం

**జమ్మికుంట.. జులై 27 ప్రజాతీర్పు**

గ్రాండ్ మాస్టర్ కరాటే 9 డాన్, జీనియస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్, గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా జమ్మికుంటకు చెందిన ప్రముఖ కరాటే గురువు, డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా, డాక్టర్ సుంకరి యాదయ్య ను జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్ ఐ రమేష్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, డాక్టర్ యాదయ్య సాధించిన ఘనత జమ్మికుంట ప్రాంతానికి గర్వకారణమని, యువతకు ఆత్మరక్షణతో పాటు క్రమశిక్షణను నేర్పడంలో ఆయన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.డాక్టర్ యాదయ్య మాట్లాడుతూ, ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని, యువతకు నాణ్యమైన కరాటే శిక్షణ అందించేందుకు కృషి కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రమేష్ తో పాటు కరాటే శిష్యులు, క్రీడా అభిమానులు, ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఈపీఎఫ్‌పై అవగాహన సదస్సు

**జమ్మికుంట జూలై 27 ప్రజాతీర్పు**



జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, వాటర్ సప్లై సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బందికి ఈపీఎఫ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈపీఎఫ్‌లో ఉద్యోగి నుంచి 12 శాతం, యాజమాన్యం మున్సిపాలిటీ నుంచి 12 శాతం చొప్పున జమ అవుతుందని వివరించారు. ఈపీఎఫ్ సభ్యుడు మరణించినట్లయితే నామినీకి సుమారు 2.5 లక్షల నుంచి 7 లక్షల వరకు బీమా ప్రయోజనాలు లభించే అవకాశం ఉందని, అర్హత మేరకు భార్యకు పెన్షన్, పిల్లలకు విద్యా సహాయం వంటి ప్రయోజనాలు కూడా అందుతాయని తెలిపారు. ప్రతి కార్మికుడు తప్పనిసరిగా ఈపీఎఫ్ నామినేషన్ పూర్తి చేసి, భార్య, పిల్లల వివరాలను నమోదు చేసుకోవాలని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజేటి రమేష్ సెక్షన్ సూపరింటెండెంట్, జి. అనిల్ సీనియర్ అసిస్టెంట్, జి. రాజిరెడ్డి మున్సిపల్ మేనేజర్, ఐ రమేష్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ కార్మికులు, వాటర్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.



## ఎలినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు.. మెట్ట పంటల సాగుపై రైతులకు అవగాహన

**కోరుట్ల జూలై 27 (ప్రజాతీర్పు)**

ఎలినో ప్రభావంతో ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసే అవకాశం లేని నేపథ్యంలో, తక్కువ నీటితో సాగు చేసే మెట్ట పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచించారు. కోరుట్ల మండలం ఐలాపూర్ రైతు వేదిక వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వర్షాభావ పరిస్థితుల్లో మెట్ట పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. తక్కువ నీటితో సాగు చేయగల పెసలు, మినుములు, కందులు, సోయాబీన్, వేరుశనగ, జొన్న, పొద్దుతిరుగుడు తదితర పంటలను సాగు చేయడం ద్వారా పెట్టుబడి భారం తగ్గడంతో పాటు రైతులకు మెరుగైన దిగుబడులు, లాభాలు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. చీడపీడల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే పంట దిగుబడులను మరింత పెంచుకోవచ్చని సూచించారు.అలాగే ఐలాపూర్ రైతు వేదికలో మూడు రోజుల పాటు విత్తన మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన విత్తనాలను పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అంజిరెడ్డి, గ్రామ సర్పంచ్ రామకృష్ణ, ఏఓ నాగమణి, ఏఈఓలు శ్రీహరి, ఫమీనా, అనిల్, నవిత, వార్డు సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## గెస్ట్ పొలిటికల్ సైన్స్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

- బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఖాళీ
- ఈనెల 29వ తేదీ లోపు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరు
- ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 27**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ బి.ఎ. ఆనర్స్ పొలిటికల్ సైన్స్ ఇంగ్లీష్ మీడియం సబ్జెక్టు మరియు పీజీ ఎం.ఏ. పొలిటికల్ సైన్స్ ఇంగ్లీష్ మీడియంలో బోధించడానికి ఇంగ్లీష్ మీడియం బ్యాక్ గ్రౌండ్ కలిగిన అభ్యర్థులు ఈనెల 29వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ కోరారు. సంబంధిత సబ్జెక్టులో 55 శాతం (ఎస్సీ/ఎస్టీలకు 50%) మార్కులతో ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అయితే పీహెచ్డీ, నెట్, సెట్ వంటి అత్యున్నత విద్యార్హతలు కలిగిన వారికి ప్రథమ ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ఈ సబ్జెక్టు బోధించే అభ్యర్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం కూడా ఉండాలని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూ మరియు డెమోలను మంచిర్యాల లోని ప్రభుత్వ ఐడి డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐడి కళాశాల ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు ఇంటర్వ్యూ మరియు డెమో తేదీలను అభ్యర్థులకు తెలియజేస్తామని పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ చెప్పారు. ఇతర వివరాలకు 9959269975 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని సూచించారు.

## 10వ షెడ్యూల్‌పై సిబల్ పిటిషన్

పార్టీ ఫిరాయింపులకు సంబంధించి రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ వ్యాఖ్యానాన్ని పునః పరిశీలించాలని కోరుతూ సీనియర్ న్యాయవాది, రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్ట్ సోమవారం విచారణకు స్వీకరించింది. దీనిపై కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎంపీలు, ఎమ్మెల్యేలు మూడింట రెండు వంతుల మంది వేరే పార్టీలోకి విలీనం కావడం ద్వారా అనర్హత వేటును తప్పించుకొనేందుకు పదో షెడ్యూల్‌లోని ఒక నిబంధన వెసులుబాటును కల్పిస్తున్నది.

# అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ ముక్త్ అభియాన్ వైద్య శిబిరం

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 27**



సోమవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం లోని శంశీర్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ వైద్య శిబిరం డిఎంహెచ్వో డాక్టర్.రవీందర్ రాథోడ్, డిప్యూటీ డిఎంహెచ్వో మరియు ప్రోగ్రాం అధికారి డాక్టర్.సుధాకర్ నాయక్ ఆదేశానుసారం కార్యక్రమం నిర్వహించారు. టి.బీ సూపర్వైజర్ శ్రీపెల్లి శశికాంత్ అక్కడ హాజరైన రోగులు, ప్రజలతో మాట్లాడారు. ఆయన క్షయ వ్యాధి నివారణకై అవగాహన కల్పిస్తూ రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా,అనుమానించాలన్నారు తగిన జాగ్రతలు పాటించాలని దీంట్లో భాగంగా పోస్టర్లని అవగాహన కొరకు విడుదల చేసి ప్రజల ముందు ఆవిష్కరించారు.జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు, ఎక్స్ రే పరీక్ష ఉచితంగా చేస్తున్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల వెయ్యి చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని తెలిపారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు. అలాగే తెమడ పరీక్ష కోసం 10 మందికి, హెచ్ఐవి,షుగర్ టెస్టులు, ఎక్స్ రే అవసరం ఉన్నవారికి 83 మందికి ఇంటికి దగ్గరలోకి మరియు రైల్వే వర్క్ షాప్ నందు పోర్టబుల్ ఎక్స్ రే యంత్రం ద్వారా రైల్వే రడగంబాల బస్తి,లో ఎక్స్ రే తీయడం జరిగింది ఈ శిబిరంలో బస్తి దవఖాన మెడికల్ ఆఫీసర్ డా.సహన, రైల్వే ఆసుపత్రి డాక్టర్.ప్రణిత, హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శ్రీనివాస్, డివిజన్ క్షయవ్యాధి సూపర్ వైజర్ శ్రీపెల్లి శశికాంత్, ఐ.సి.టి.సి కౌన్సిలర్ జగన్మోహన్, ఏఎన్ఎం లు, స్రవంతి విమల ఎక్స్రే టెక్నీషియన్ రాజేష్, ఆశ కార్యకర్తలు భాగ్యలక్ష్మి, లావణ్య, పరమేశ్వరీ,భాగ్యశీల తదితరులు సేవలందించారు.



## గాండ్ల శ్రీనివాస్ ను సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

శాలువాలతో సన్మానిస్తున్న డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**నర్సంపేట టౌన్ జూలై 27 ప్రజా తీర్పు**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి నర్సంపేట వ్యవసాయ గ్రేన్ మార్కెట్ గుమాస్తాల సంఘం ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా గాండ్ల శ్రీనివాస్ ను సన్మానించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్ ఇటీవల నర్సంపేట వ్యవసాయ గ్రేన్ మార్కెట్ గుమాస్తా సంఘం ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని బీసీ సంక్షేమ సంఘం నాయకుల సమక్షంలో గాండ్ల శ్రీనివాస్ ను శాలువా కప్పి సన్మానించుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, నర్సంపేట పట్టణ సహాయ కార్యదర్శి శీరంశెట్టి రాజేందర్ పెరక తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగూడెం 21వ డివిజన్‌లో రూ.80 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు కార్పొరేటర్ దంపతుల ఘన స్వాగతం

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 27 (ప్రజా తీర్పు)**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ పరిధిలో సుమారు ?80 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు 21వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి, సాయికుమార్ దంపతులు శాలువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. శంకుస్థాపన అనంతరం కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి మాట్లాడుతూ, డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంలో ప్రత్యేక కృషి చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు డివిజన్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డివిజన్ పరిధిలో ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్, వ్యవసాయ శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## కాసాని లక్ష్మీనగర్ వాసులకు వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించాలి

- సిపిఎం హెచ్చరిక: నిర్లక్ష్యం కొనసాగితే విద్యుత్ కేంద్రం వద్ద ఆందోళన ఉధృతం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్, జూలై 27 (ప్రజా తీర్పు)**

సీతంపేట గ్రామపంచాయతీ పరిధిలోని కాసాని లక్ష్మీనగర్ వాసులకు వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం విద్యుత్ కేంద్రం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు బచ్చలకూర శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 21వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి, సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ మాట్లాడుతూ, గత పదేళ్లుగా సిపిఎం పార్టీ పోరాటాల ఫలితంగా కాసాని లక్ష్మీనగర్‌లో సుమారు 60 మంది నిరుపేదలు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని తెలిపారు. అనంతరం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయం వద్ద నిర్వహించిన ఆందోళనల ఫలితంగా ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకం కింద 42 మంది లబ్ధిదారులకు విద్యుత్ మీటర్లు మంజూరు చేసి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. అయితే మీటర్లు బిగించి 15 రోజులు గడిచినా ఇప్పటికీ విద్యుత్ సరఫరా ప్రారంభించకపోవడం విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. వెంటనే విద్యుత్ సరఫరా ప్రారంభించి కాసాని లక్ష్మీనగర్ ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ కేంద్రం వద్ద విద్యుత్ నిలిపివేసి ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు గండమాల భాస్కరరావు, కొండ కృష్ణ, చింతలపూడి సాయి, చింతలపూడి కృష్ణ, మురిపిటి నాగయ్య, శోభన్, స్టాలిన్, సత్యనారాయణ, బంగారి రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎలిగేన్స్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 విజేత పవర్ స్ట్రైకర్స్

- బాలకృష్ణ సారథ్యంలో వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా పవర్ స్ట్రైకర్స్ ఘనవిజయం
- లీగ్ నుంచి ఫైనల్ వరకు ఒక్క ఓటమి లేకుండా అద్భుత ప్రదర్శన
- వికెట్ కీపింగ్‌లో నాగబాబు మెరుపులు... టోర్నీ బెస్ట్ కీపర్‌గా ప్రశంసలు






**కుత్బుల్లాపూర్, జులై 27 (ప్రజా తీర్పు)**

బండమందారంలోని శ్రీ వాసుదేవ క్రికెట్ గ్రౌండ్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఎలిగేన్స్ ప్రీమియర్ లీగ్ (ఈపీఎల్) సీజన్--2 ఘనంగా ముగిసింది. శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నీలో ఐదు జట్లు క్రీడాస్ఫూర్తితో పోటీపడి అభిమానులకు ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లను అందించాయి. చివరికి బాలకృష్ణ నాయకత్వంలోని పవర్ స్ట్రైకర్స్ జట్టు అద్భుత సమిష్టి ప్రదర్శనతో వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా నిలిచి తన ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించింది. లీగ్ దశలో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ విజయాలు సాధించిన పవర్ స్ట్రైకర్స్ జట్టు ఎనిమిది పాయింట్లతో పట్టికలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. అత్యుత్తమ నెట్ రన్‌రేట్ నమోదు చేసిన ఈ జట్టు అనంతరం జరిగిన నాకౌట్ దశలోనూ అదే జోరును కొనసాగించింది. సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌ల్లో ప్రత్యర్థులపై పూర్తి ఆధిపత్యం చెలాయించి టోర్నీ మొత్తం ఒక్క ఓటమి కూడా లేకుండా విజేతగా అవతరించింది. టోర్నీలో మన్నే స్ట్రైకర్స్--11 జట్టు రన్నరప్‌గా నిలవగా, ద ఎలైట్స్ ఆఫ్ ఎలిగేన్స్, ఫియర్‌లెస్ వారియర్స్ (ఎంపీటీ), రాక్ స్టార్స్ జట్లు కూడా పోటీతత్వాన్ని ప్రదర్శిస్తూ ప్రతి మ్యాచ్‌ను ఆసక్తికరంగా మార్చాయి. జట్ల మధ్య జరిగిన హోరాహోరీ పోటీ ప్రేక్షకులను చివరి బంతి వరకు ఉత్కంఠలో ముంచెత్తింది. పవర్ స్ట్రైకర్స్ విజయానికి ఆటగాళ్ల సమిష్టి కృషే ప్రధాన బలంగా నిలిచింది. ఆల్‌రౌండర్ నరసింహ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో కీలక ప్రదర్శన చేసి జట్టు విజయాల్లో ప్రధాన పాత్ర పోషించాడు. వినోద్ టోర్నీలో అత్యధిక పరుగులు సాధించి అత్యుత్తమ బ్యాట్స్‌మన్‌గా నిలవగా, దుర్గారావు అత్యధిక వికెట్లు పడగొట్టి బౌలింగ్ విభాగంలో తన సత్తాను చాటుకున్నాడు. ఇక వికెట్ల వెనుక నాగబాబు ప్రదర్శించిన చురుకుదనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మెరుపువేగంతో చేసిన స్టంపింగ్స్, అద్భుత క్యాచ్‌లు, ఖచ్చితమైన వికెట్ కీపింగ్‌తో ప్రేక్షకులు, నిర్వాహకులు, సహచర ఆటగాళ్ల ప్రశంసలు అందుకున్న ఆయన టోర్నీ అత్యుత్తమ వికెట్ కీపర్ అవార్డును దక్కించుకున్నాడు. పవర్ స్ట్రైకర్స్ వరుస విజయాల్లో నాగబాబు పాత్ర విశేషమని క్రీడాభిమానులు కొనియాడారు. టోర్నీ మొత్తం యువ క్రికెటర్ల ప్రతిభ, జట్ల మధ్య ఆరోగ్యకరమైన పోటీ, క్రీడాస్ఫూర్తి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి మ్యాచ్ చివరి బంతి వరకు ఉత్కంఠ రేకెత్తించడంతో అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఇలాంటి టోర్నీలు కీలక పాత్ర పోషిస్తాయని పలువురు క్రీడాభిమానులు అభిప్రాయపడ్డారు. టోర్నీని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకుడు శ్రీనివాస్ యాదవ్తో పాటు కమిటీ సభ్యులను పాల్గొన్న జట్లు, క్రీడాకారులు, అభిమానులు అభినందించారు. భవిష్యత్తులో ఎలిగేన్స్ ప్రీమియర్ లీగ్ను మరింత ఉన్నత స్థాయిలో నిర్వహించి యువ క్రీడాకారులకు జాతీయ స్థాయి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు.



## విత్తనాల మేళ... రైతులకు రాయితీపై విత్తనాల పంపిణీ...

వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో

**(పగడాలరామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) జులై 27**

గార్ల స్థానికరైతు వేదిక లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించబడిన విత్తన మేళా కార్యక్రమం లో పాల్గొన్నస్థానిక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతి.. రాజు తండా సర్పంచ్ బానోత్ సుశీల గోపాలపురం సర్పంచ్ భూక్యా భారతి ఈ సందర్బంగా రైతులకు రాయితీ పై కంది పెసర మినుములు విత్తనాలు రాయితీ పై వ్యవసాయ అధికారి రామారావు విస్తరణ అధికారులు సాయిప్రకాష్ పూజిత లతో కలిసి పంపిణీ చేసారు.. ఈ సందర్బంగా వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్నినో ప్రభావం వర్షాభావ పరిస్థితి లో రైతులు తక్కువ నీటి వినియోగం తో స్వల్ప కాలిక పంటలు ఆరుతడి పంటలు పప్పు దినుసులు చిరుధాన్యాలు కూరగాయలు సాగు శ్రేయస్కరం అని ఈ దిశగా ఆలోచన చేయాలని వరి మాగాణులలో నీటి కొరత వలన వరి పంటకు సరిపడా నీరు అందే అవకాశం లేకపోవడం వలన పెసర సాగు చేయడం వలన భూసారం మెరుగవడం తో పాటుగా తక్కువ రోజులలో పంట చేతికి వస్తుందని కూరగాయలు సాగు చేయడం వలన నిరంతరం ఆదాయం వస్తుందని... పంటల సాగు లో వ్యవసాయ అధికారుల సాంకేతిక సలహాలు సూచనలు పాటించి సమగ్ర పోషక యాజమాన్యం సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని రసాయన ఎరువులు మితం గా వాడుతూ సేంద్రియ మరియు జీవన ఎరువులు ఎక్కువ గా వినియోగించాలని భూసారాన్ని పరిరక్షించుకోవాలని కోరారు



## గీతం నృత్య స్టూడియోలను ప్రారంభించిన కళైమామణి నందిని రమణి

**పటాన్ చేరు జూలై 27 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

ప్రముఖ భరతనాట్య కళాకారిణి, పండితురాలు, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత కళైమామణి నందిని రమణి, గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని లలిత, ప్రదర్శన కళల విభాగం కొత్తగా స్థాపించిన నృత్య స్టూడియోను సోమవారం ప్రారంభించారు. ఈ అత్యాధునిక సౌకర్యాలు, కళా విద్యను బలోపేతం చేయడానికి, సృజనాత్మక అభ్యాసం, కళాత్మక నైపుణ్యం కోసం విద్యార్థులకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను అందించడానికి గీతం నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు. తొలుత ఆమె గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో కొత్తగా చేరిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఇండక్షన్ కార్యక్రమంలో 'నృత్యం, సంస్కృతి, సమాజం' అనే అంశంపై స్ఫూర్తిదాయక ఉపన్యాసం చేశారు. నూతన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, నృత్యం, సంస్కృతి, సమాజం మధ్య ఉన్న విడదీయరాని బంధాన్ని నందిని రమణి అనర్గళంగా వివరించారు. ప్రదర్శన కళలు భారతదేశపు గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో, అలాగే వ్యక్తిగత శీలాన్ని, సామూహిక గుర్తింపును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆమె నొక్కి చెప్పారు. ప్రఖ్యాత విదుషి టి. బాలసరస్వతితో తనకున్న అనుబంధానికి సంబంధించిన మధుర జ్ఞాపకాలను కూడా ఆమె పంచుకున్నారు. భారతదేశపు అత్యంత విశిష్టమైన శాస్త్రీయ నృత్య సంప్రదాయాలలో ఒకటైన దాని గురించి విద్యార్థులకు అరుదైన అంతర్దృష్టులను అందించారు అలాగే పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్ రచించిన బెహాగ్ రాగంలోని ఒక జావళి ఆకర్షణీయమైన ప్రదర్శనతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ జావళిని ఆమె బాలమ్మ (విదుషి టి.బాలసరస్వతి) వద్ద నేరుగా నేర్చుకున్నారు. ఆమె ప్రదర్శన, విద్యార్థులు, అధ్యాపకులకు ప్రఖ్యాత బాలసరస్వతి శైలి యొక్క ప్రామాణిక అనుభూతిని అందించడమే గాక, ఉత్సాహభరితమైన ప్రశంసలను అందుకుంది నందిని రమణి విజ్ఞానదాయమైన సంభాషణకు లలిత, ప్రదర్శన కళల విభాగం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఆమె పర్యటన, భారతదేశపు కాలాతీత శాస్త్రీయ నృత్య వారసత్వం పట్ల, సమకాలీన సమాజంలో దాని నిరంతర ప్రాముఖ్యత పట్ల విద్యార్థులలో లోతైన అవగాహనను పెంపొందించడానికి స్ఫూర్తినిచ్చిందని పేర్కొంది.

# రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుతో లబ్ధి పొందాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 27**



ప్రస్తుతం నెలకొన్న ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించేందుకు రైతులు వరి సాగు మినహా ప్రత్యామ్నాయ పంటల సాగు చేసి లబ్ధి పొందాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల రైతు వేదికను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో ఇప్పటివరకు తక్కువ వర్షపాతం నమోదు అయిందని, రాబోవు 3 నెలలలో కూడా ఈ పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. నీటి లభ్యతలో లోటు ఉండడంతో వరి సాగులో నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. నీటి ఇబ్బంది కారణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి లబ్ధి పొందాలని తెలిపారు. భూగర్భ జలం తక్కువగా ఉందని, రైతులు ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని, పప్పుధాన్యాలు, పత్తి, కూరగాయలు, ఆయిల్ పామ్ వంటి నీరు తక్కువ అవసరం ఉన్న పంటలు సాగు చేయాలని, అవసరమైన రాయితీ విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తక్కువ సమయంలో పంట చేతికి వచ్చే తక్కువ నీటి అవసరం ఉన్న పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు వివరించాలని తెలిపారు. మండలాలు, గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించి ఆదాయం వచ్చే పంటలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, భూసార పరీక్షలు నిర్వహించి కార్డులు అందించడం జరుగుతుందని, పంట సాగుకు అనుగుణంగా యూరియా అందించడం జరుగుతుందని తెలిపారు. మండల కేంద్రంలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, ల్యాబ్, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. బెల్లంపల్లి మండలం గురజాల గ్రామంలో గల రైతు వేదికలో ఏర్పాటు చేసిన రాయితీ విత్తనాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి సురేఖతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ప్రస్తుత ఎల్ నినో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంట రకాన్ని ఎంచుకోవాలని, తక్కువ నీటి అవసరం గల పంటలను సాగు చేసి లబ్ధి పొందాలని తెలిపారు. ఈ క్రమంలో రైతులకు రాయితీ విత్తనాలు, ఎరువులు అందించడం జరుగుతుందని, రైతులు తమ సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు, విత్తనాలు పొందాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని మండల తహసిల్దార్ కృష్ణతో కలిసి సందర్శించి ప్రత్యేక సమగ్ర సవరణ, సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ప్రజల నుంచి సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీల తరపున నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్లు ఇంకా ఎన్యుమరేషన్ ఫారాలు అందించని వారి నుండి సేకరించి బూత్ స్థాయి అధికారులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరి చూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 1980-81 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

- ఘనంగా నిర్వహణ
- నాలుగు దశాబ్దాల తర్వాత కలిసిన సహపాఠులు...



**కురవి జులై 27 (ప్రజా తీర్పు విలేకరి)**

కురవి మండలం రాజోలు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1980--81 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్సీ పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం ఇరవై రెండు మంది పూర్వ విద్యార్థులు (ఆరు మంది విద్యార్థినులు, పదహారు మంది విద్యార్థులు) తమ జీవిత భాగస్వాములతో కలిసి పాల్గొని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు.

**గురువులకు ఘన సన్మానం...**

అప్పటి ఉపాధ్యాయులు గసిగంటి నారాయణ వారి ధర్మపత్నితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.దామోదర్,గ్రామ ఉపసర్పంచ్ కోక్కు శ్రీనివాస్ సమక్షంలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను మెమెంటోలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం పూర్వ విద్యార్థులు తమ గురువు ని,ప్రధానోపాధ్యాయులు,ఉపసర్పంచ్ ను శాలువాలు కప్పి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

**దూర ప్రాంతాల నుంచి హాజరైన పూర్వ విద్యార్థులు...**

హైదరాబాద్, మధిర, వైరా తదితర ప్రాంతాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు,వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని చిన్ననాటి స్నేహాన్ని మరోసారి గుర్తుచేసుకున్నారు. పాఠశాల రోజులలో మధురానుభూతులను పంచుకుంటూ అందరూ భావోద్వేగ క్షణాలను ఆస్వాదించారు.

**సమన్వయంతో విజయవంతమైన నిర్వహణ...**

ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మహబూబాబాద్‌లో సీనియర్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కేదాసు వాసుదేవ్ కన్వీనర్‌గా, బందేల కళింగరెడ్డి ఆర్గనైజర్‌గా, తుళ్లూరి దాసయ్య అడ్వైజర్‌గా, మహబూబాబాద్ జిల్లా లీగల్ సెల్ సీనియర్ అడ్వకేట్ దాసరి నాగేశ్వరరావు మార్గ దర్శకత్వంలో సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు.

**భావితరాలకు ఆదర్శం కావాలి...**

ఈ సందర్భంగా కన్వీనర్ కేదాసు వాసుదేవ్ మాట్లాడుతూ... పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు స్నేహ బంధాలను మరింత బలోపేతం చేయడమే కాకుండా,భావితరాలకు మంచి సంప్రదాయాన్ని అందిస్తాయని, నేటి విద్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు.అలాగే గసిగంటి నారాయణ మాట్లాడుతూ ఇటువంటి ఆత్మీయ సమ్మేళనాలు విలువలు, అనుబంధాలు, గురు-శిష్య సంబంధాల గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేసే వేదికలుగా నిలుస్తాయని అన్నారు.

**మధుర జ్ఞాపకాలతో వీడ్కోలు...**

సాయంత్రం కార్యక్రమం ముగింపు సందర్భంగా అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, మరలా త్వరలో కలుసుకుందామని మాట ఇచ్చుకుని తమ తమ స్వస్థలాలకు పయనమయ్యారు.ఇదీ కదా పూర్వ విద్యార్థుల ఐక్యత అంటే అని వారికి వారే గర్వపడేలా అనిపించిందని,వారి సంతోషాలకు అవధులు లేకుండా సంతోషంగా పయనమయ్యారు.



## అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలి

- లేకుంటే ఏఐసీసీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం
- మాదిగ శక్తి, భారత ఎరుకల అభివృద్ధి సంఘం హెచ్చరిక

**(దుర్గం నగేష్ ,:ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 27:**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ప్రకటించిన 'అంబేద్కర్ అభయ హస్తం' పథకాన్ని వెంటనే అమలు చేయాలని మాదిగ శక్తి సంక్షేమ సంఘం, భారత ఎరుకల అభివృద్ధి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఢిల్లీలోని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద అంబేద్కర్ అభయ హస్తం సాధన కోసం నిర్వహించిన దళిత, గిరిజన ధర్నాలో మాదిగ శక్తి సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్ సన్ని, భారత ఎరుకల అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కండెల వెంకటేష్ మాట్లాడారు. వారు మాట్లాడుతూ, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు చేవెళ్లలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ--ఎస్టీ డిక్లరేషన్ పేరుతో 12 ప్రధాన హామీలు ప్రకటించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తొలి మంత్రివర్గ సమావేశంలో వాటిని అమలు చేస్తామని పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ, బెల్లయ్య నాయక్, ప్రీతమ్ తదితర నాయకులు హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు గడుస్తున్నప్పటికీ అంబేద్కర్ అభయ హస్తం అమలుపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు చేపట్టలేదని విమర్శించారు. ఈ అంశంపై ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ నియోజకవర్గాల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు కూడా స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సమస్యపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షించేందుకే ఢిల్లీలో ఉద్రిక్త పరిస్థితులు ఉన్నప్పటికీ జంతర్‌మంతర్ వేదికగా ధర్నా నిర్వహించామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీని నిలబెట్టుకుని అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే త్వరలో ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ఆందోళన చేపట్టి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ శక్తి సంక్షేమ సంఘం, భారత ఎరుకల అభివృద్ధి సంఘం నాయకులు బుల్లెట్ సుజిత్ రావణ్, మద్దెల భవాని, కండెల వెంకటేశ్వర్లు, తగరం రజిత, గంగాధరి లక్ష్మి, వనం పుల్లయ్య, వనం గంగాధర్, వనం కావేరి, వనం లత, బోయిని రంజిత్, ఏటా సంపత్, పల్లె రాకేష్, నేరెళ్ల మహేందర్, కోల ప్రసాద్, చొప్పదండి లక్ష్మణ్, ఆర్నకొండ ఈశ్వర్ దాస్, గంధం కిరణ్, బ్యాంక్ రాజన్న, జగన్నాథం దుర్గాప్రసాద్, ఎర్ర రాందాస్, కొప్పు శ్రీనివాస్, బోరే లక్ష్మణ్, బోరే శ్రీనివాస్, పొన్నం సంతోష్, బుద్దె సాగర్, బొక్కు శ్రీనివాస్, మేరుగు కుమార్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దాలి

- ఆధునిక బోధనా విధానాలపై ప్రధానోపాధ్యాయులు పట్టు సాధించాలి
- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- అమర్‌నగర్ జడ్పీహెచ్ఎస్‌లో సమగ్ర సేవా శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్

**(దుర్గం నగేష్ ,ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 27:**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంలో ప్రధానోపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. ఆధునిక బోధనా విధానాలు, సాంకేతిక పరిజ్ఞానంపై ఉపాధ్యాయులు నిరంతరం అవగాహన పెంచుకుని విద్యార్థుల అభ్యసన నైపుణ్యాలను మెరుగుపర్చాలని సూచించారు.

సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల (బాలుర విభాగం), అమర్‌నగర్లో రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల సమగ్ర సేవా ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన "విద్యా బోధనలో యంత్ర మానవ సాంకేతికత" కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధానోపాధ్యాయులు బోధనా నాయకత్వం, డిజిటల్ అక్షరాస్యత, కృత్రిమ మేధస్సు, యంత్ర మానవ సాంకేతికత, వినూత్న బోధనా పద్ధతులపై సమగ్ర అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతి ప్రధానోపాధ్యాయుడు తమ పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపర్చాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దడంలో ప్రధానోపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు యంత్ర మానవ సాంకేతికత, కృత్రిమ మేధస్సు వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని బోధనలో భాగం చేయాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాను విద్యా రంగంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని, శిక్షణ కార్యక్రమాలను కేవలం హాజరుకు పరిమితం చేయకుండా పాఠశాల అభివృద్ధికి ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి వనరుల నిపుణులు, ప్రధాన శిక్షకులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి ప్రతినిధులు, ప్రధాన శిక్షకులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


# తెలంగాణ ఉద్యమకారులకు విస్తృత స్థాయి సమావేశం

- ఐడెంటిటీ కార్డులు, సంక్షేమ పథకాలు అమలు చేయాలి ఎక్కటి సంజీవరెడ్డి

**జమ్మికుంట జూలై 27 ప్రజాతీర్పు**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, రాష్ట్ర అధ్యక్షులు డా. చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణంలో పట్టణ అధ్యక్షుడి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర సెక్రటరీ జనరల్, జిల్లా అధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి పాల్గొని మాట్లాడారు.తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం ఏర్పాటైన కే.కే. కమిటీ తెలంగాణ అమరజ్యోతి వేదికగా ఈ నెల 8 నుంచి 22 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం, ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు, వివిధ జిల్లాల ఉద్యమకారులతో విస్తృత స్థాయిలో సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ నెల 20న జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ తరఫున కే.కే. కమిటీ ముందు పలు కీలక డిమాండ్లను ఉంచినట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని అధికారికంగా గుర్తించి ఉద్యమకారుల ఐడెంటిటీ కార్డులు, హెల్త్ కార్డులు, 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. జార్ఖండ్ రాష్ట్రంలో ఉద్యమకారులకు కల్పించిన గుర్తింపు, సంక్షేమాన్ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని అమలు చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన వారు, జైలు శిక్షలు అనుభవించిన వారు, ఆర్థికంగా నష్టపోయిన ఉద్యమకారులను గుర్తించి, వారికి తగిన గౌరవం, సంక్షేమం కల్పించేలా ముఖ్యమంత్రి వెంటనే కే.కే. కమిటీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.త్వరలోనే తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఉద్యమకారుల సమస్యలు, డిమాండ్లపై వినతిపత్రం సమర్పించనున్నట్లు ఎక్కటి సంజీవరెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆరే రమేష్ రెడ్డి, రచ్చ గణేష్, పతకాల ఓదెలు, కొంగరి రవీందర్, ఎభూషి ఓదెలు, బిట్ల రమేష్, మంకాలి రమ, రావుల రాజబాబు, ఎజ్జ తిరుపతి, కంకణాల సమ్మిరెడ్డి, ఏగీత కొమురయ్య, పోచాల వెంకన్న, బొలవెన ఎర్రయ్య, బండారి సమ్మయ్య, కునమల్లా రాజేందర్, సీమంతుల మల్లేశం, కామిశెట్టి పాపయ్య, గుడికందుల రాజయ్య, యామ శ్రీనివాస్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శంకుస్థాపన

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 27 (ప్రజా తీర్పు)**

కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు, మేయర్ ఎం. గణేష్ సోమవారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుజాతనగర్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. నాయకులగూడెం--లెనిన్ నగర్‌లో ?49 లక్షలతో సైడ్ డ్రెయిన్ల నిర్మాణం, మరో ?27 లక్షలతో అదనపు సైడ్ డ్రెయిన్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. అలాగే సుజాతనగర్‌లో ?10 లక్షలతో ప్రజా మరుగుదొడ్డి నిర్మాణం, గొల్లగూడెం నుంచి రాఘవాపురం బ్రిడ్జి వరకు ?20 లక్షలతో డబ్ల్యూబీఎం లింక్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కోమటిపల్లిలో ?45 లక్షలతో సైడ్ డ్రెయిన్ల నిర్మాణం, లక్ష్మీదేవిపల్లిలో ?46 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం, వేపలగడ్డలో ?5 లక్షలతో బస్ షెల్టర్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ పనులు పూర్తయితే ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లలిత, సంబంధిత డివిజన్ కార్పొరేటర్లు, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, సొసైటీ చైర్మన్ హనుమంతరావు, సాబీర్ పాషా, నాగసీతారాములు, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఎంఆర్ఓ, ఎంపీడీఓ, ఎస్సైతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ కార్యదర్శిగా తోట శ్రీనివాస్

**దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 27**

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ లిజాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్ మరియు లిరాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి సూర స్రవంతి వారి ఆధ్వర్యంలో, జాతీయ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో తోట శ్రీనివాస్ వారిని జాతీయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక (ఖశీరఅఅస్త్ర) పత్రాన్ని అందజేయడం జరిగింది. సమాచార హక్కు చట్టం--2005 పరిరక్షణ, ప్రజల్లో అవగాహన పెంపు, పారదర్శక పాలన, జవాబుదారీతనం మరియు అవినీతి నిర్మూలన కోసం తోట శ్రీనివాస్ మరింత సమర్థవంతంగా సేవలందిస్తారనే విశ్వాసంతో ఈ బాధ్యతలను అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా సమాచార హక్కు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడంలో తోట శ్రీనివాస్ వారి సేవలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అలాగే సంస్థ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన నిబద్ధతతో పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కుటుంబం తరఫున జాతీయ కార్యదర్శిగా నియమితులైన తోట శ్రీనివాస్ వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, వారి పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తున్నాము. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,జాతీయ సహాయ కార్యదర్శి అన్నవరం సందీప్ రెడ్డి,రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చింతల రాఘవేందర్,రాష్ట్ర కో కన్వీనర్ గడప కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రకాష్ పటేల్,అరవింద స్వామి,రాష్ట్ర కార్యదర్శులు రావుల నవీన్ కుమార్,కేడెల ప్రసాద్,మడుపు వేణు గోపాల్ రావ్,రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఏ.శ్రీకాంత్ రెడ్డి,శివ కుమార్ గౌడ్,అశోక్ కుమార్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గుడ్డేటి ప్రవీణ్,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము అశోక్,నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు మంద సాయి బాబు తదితర జాతీయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల పిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్ ..

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 27**

సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్ పిర్యాదుదారుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు వివిధ సమస్యలపై ఫిర్యాదులకు సంబంధించి బాధితులు ఎస్పి గారిని ప్రత్యక్షంగా కలిసి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి గారు ప్రతి ఒక్క బాధితుడి సమస్యను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులుతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుం దని ఎస్పి గారు తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.





## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత...

కాంగ్రెస్ నాయకులు పర్షిక రాజు.

**(పగడాల రామారావు ప్రజా తీర్పు బయ్యారం మండల ప్రతినిధి )జులై 27**

బయ్యారం. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సహకారంతో స్థానిక మండల పరిధికాచనపల్లి గ్రామపంచాయతీ కిష్టాపురం గ్రామానికి చెందిన గూగులోత్ లక్ష్మి కి 34000 రూపాయలు సీఎం రిలీఫ్ చెక్కును సోమవారం కాచనపల్లి సర్పంచ్ యలం రేవతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్షిక రాజు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ఆర్థిక పరమైన ఇబ్బందులతో గురవుతున్న ప్రతి పేదవారికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బానోత్ రాంబాబు నునవత్ కిషన్ బానోత్ కిషన్ గూగులోత్ సోమ్లా గూగులోత్ బీమూడు బానోత్ కిషన్ కొట్టం వెంకటేష్ గ్రామ పెద్దలు ఎమ్మెల్యే గారికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు తదితరులు పాల్గొన్నారు..



## పలు బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి కొప్పుల పరామర్శ

**( ఎలుక భగవాన్ యాదవ్,ప్రజాతీర్పు ఎండపల్లి) జులై 27:**

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండలంలోని పలు బాధిత కుటుంబాలను సోమవారం పరామర్శించారు. ధర్మారం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవి రాజారాం ఇటీవలే ప్రమాదవశాత్తు బావిలో పడగా తీవ్ర గాయాలయ్యాయి, ఆయనను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త జైన రాజేశం కు ప్రమాదంలో కాలు ఫ్యాక్చర్ కాగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నంది మేడారం గ్రామానికి చెందిన చెనెల్లి అంజయ్య కుమారుడు శ్రీనివాస్ మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యాల బలరాం రెడ్డి, ఆవుల శ్రీనివాస్, అమరపెల్లి నారాయణ, పాక వెంకటేశం, మహిళా నాయకురాలు ఆవుల లత యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.



## మాట నిలబెట్టుకున్న బోయిన్‌పేట కౌన్సిలర్ శ్రీలత క్రాంతి కుమార్.. రెండు నెలల వేతనంతో పేద కుటుంబాలకు అండ

**మంథని, జూలై-27 (ప్రజాతీర్పు)**

ప్రజలకు ఇచ్చిన హామీని ఆచరణలో చూపిస్తూ మంథని పట్టణంలోని 6వ వార్డు కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి కుమార్ తనకు వచ్చిన రెండు నెలల కౌన్సిలర్ వేతనాన్ని బోయిన్‌పేట వార్డు పేదల సంక్షేమం కోసం వినియోగించారు. ఈ సందర్భంగా బోయిన్‌పేటకు చెందిన నాలుగు నిరుపేద కుటుంబాలకు బియ్యం, కిరాణా సరుకులు, ఇతర నిత్యావసర వస్తువులను పంపిణీ చేసి అండగా నిలిచారు. స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచి ప్రజల మద్దతుతో భారీ మెజారిటీతో విజయం సాధించిన అనంతరం ప్రతి నెల తన కౌన్సిలర్ వేతనాన్ని ప్రజల సంక్షేమానికే వినియోగిస్తానని ఇచ్చిన హామీలో భాగంగానే ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు శ్రీలత క్రాంతి తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని పేర్కొన్నారు. పేద కుటుంబాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిత్యావసర సరుకులు అందజేయడం ద్వారా వారి కష్టకాలంలో తోడుగా నిలవాలని ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే స్వంత నిధులతో కూడా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొంటూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సహాయం చేయడం, అత్యవసర పరిస్థితుల్లో అండగా నిలవడం, సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని వెల్లడించారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయబోనని, బోయిన్‌పేట అభివృద్ధి, వార్డు ప్రజల సంక్షేమం, పేదల శ్రేయస్సే తన ప్రధాన లక్ష్యమని శ్రీలత క్రాంతి స్పష్టం చేశారు. నీతి, నిజాయితీ, నిస్వార్థ సేవా భావంతో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి బోయిన్‌పేటను ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసిన జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల జూలై 27 (ప్రజాతీర్పు)**



తెలంగాణ రాష్ట్ర తొలి వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సోమవారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్‌కు పూల బొకే అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ భేటీలో పలు అంశాలపై ఇరువురు చర్చించినట్లు సమాచారం.

# యశోద ఆసుపత్రిలో పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

- ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

**నర్సంపేట టౌన్ జూలై 27 ప్రజా తీర్పు**



"ఏం చేస్తారో చేయండి.. మా పెద్దిని కాపాడండి" వైద్యులకు చేతులెత్తి నమస్కరించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దేవుడున్నాడు, డాక్టర్లున్నారు.. అన్నీ సవ్యంగానే జరుగుతాయి. గుండె చెదరొద్దు ధైర్యంగాఉండండి పెద్ది సుదర్శన్ రెడ్డి భార్యా పిల్లలు, కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పిన కేసీఆర్. పెద్ది సుదర్శన్ రెడ్డికి అందుతున్న అత్యున్నత చికిత్సపై ఆరా తీసిన అధినేత. ప్రపంచ స్థాయి అత్యుత్తమ చికిత్స అందుతున్నది -- కేసీఆర్ కి తెలిపిన యశోద డాక్టర్లు. పూర్తి స్థాయి సమాచారం ఇవ్వడానికి మరో 48 గంటలు పడుతుంది – డాక్టర్లు. తీవ్ర అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న పార్టీ సీనియర్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడానికి సికింద్రాబాద్ యశోదా దవాఖానకు చేరుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అందుతున్న చికిత్స గురించి డాక్టర్లతో వాకబు చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డికి చికిత్స అందుతున్న ఐసీయూ వార్డుకు చేరుకొని, డాక్టర్లతో కలిసి అక్కడ పెద్దికి అందుతున్న చికిత్స విధానాన్ని పరిశీలించారు.దాదాపు అరగంట సేపు అక్కడే నిలుచుని డాక్టర్లతో చికిత్స అందుతున్న తీరును గురించి క్షుణ్ణంగా ఆరా తీశారు. కాగా పెద్ది సుదర్శన్ రెడ్డికి ప్రపంచ స్థాయి అత్యుత్తమ చికిత్సను అందిస్తున్నామని, అవసరమైన మేరకు విదేశాల నుంచి కూడా డాక్టర్లతో కన్సల్టెన్సీ తీసుకుంటున్నామని డాక్టర్లు తెలిపారు. గుండె ఊపిరితిత్తులు మిగతా అవయవాలు అన్ని పనిచేస్తున్నాయని కాకపోతే కొంత బ్రెయిన్ ఇంకా పునరుత్తేజం చెందాల్సి ఉన్నదని అందుకు మరో 48 గంటలు సమయం పట్టే అవకాశం ఉన్నదని డాక్టర్లు వివరించారు. ఇటువంటి పరిస్థితుల్లో పూర్తి స్థాయిలో, స్పష్టమైన నిర్దిష్ట సమాచారం ఇవ్వడానికి మరికొంత సమయం పడుతుందని తెలిపారు. కాగా.. ఖర్చుకు వెనకాడకుండా పెద్ది సుదర్శన్ రెడ్డిని కాపాడుకోవడానికి పార్టీ శాయశక్తులా కృషి చేస్తుందని కేసీఆర్ స్పష్టం చేశారు. ఐసీయూలో వైద్య చికిత్స విధానాన్ని పరిశీలించిన అనంతరం, కుటుంబ సభ్యుల వద్దకు చేరుకున్న కేసీఆర్, వారికి భరోసాను, ధైర్యాన్ని అందించారు. డాక్టర్ల కృషితో, దేవుని దయతో, ప్రజల ఆశీర్వాదంతో ఆయన కోలుకుంటాడని కేసీఆర్ విశ్వాసాన్ని ప్రకటించారు. ఆందోళన చెందవద్దని భార్యాపిల్లలకు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చి గుండె ధైర్యం నింపారు. అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తామని కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. దాదాపు 45 నిమిషాల పాటు ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన కేసీఆర్ ఈసందర్భంగా మాట్లాడుతూ..."మీరేం చేస్తారో చేయండి.. కానీ మా పెద్ది సుదర్శన్ రెడ్డిని కాపాడండి" అంటూ డాక్టర్లకు కేసీఆర్ చేతులెత్తి నమస్కరించారు. కాగా.. అమెరికా తదితర విదేశాల నుంచి డాక్టర్లతో మాట్లాడుతూ అవసరమైన సలహాలు తీసుకుంటూ, అత్యున్నత స్థాయి సాంకేతిక పరిజ్ఞానం కలిగిన వ్యవస్థలతో, సీనియర్ డాక్టర్లతో చికిత్సను అందిస్తున్నామని డాక్టర్లు తెలిపారు. ఎప్పటికప్పుడు ఎంఆర్ఐ తదితర అవసరమైన పరీక్షలు చేస్తూ, డాక్టర్ల బృందం చేత సమావేశాలు నిర్వహించుకుంటూ నిర్ణయాలు తీసుకుంటూ, ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరిచే దిశగా అత్యున్నత చికిత్స అందిస్తున్నామని, డాక్టర్లు తెలిపారు. తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని, దవాఖాన డైరెక్టర్ డాక్టర్ పవన్ గోరుకంటి, ఎండి ఏఎస్ రావు, జెఎస్ రావు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులు... భార్య స్వప్న, కొడుకు నిదర్శన్ రెడ్డి, కూతురు ధర్మిష్ట, అన్నలు శ్రీనివాసరెడ్డి, రవీందర్ రెడ్డి, చెల్లెలు స్వాతి తదితరులతో మాట్లాడిన కేసీఆర్ వారికి ధైర్యాన్ని భరోసాను నింపారు. ఈ సందర్భంగా కేసీఆర్ గారితో పార్టీ ముఖ్యులు మాజీ మంత్రులు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, రాజయ్య, వేముల ప్రశాంత్ రెడ్డి, సత్యవతి రాథోడ్, పద్మారావు గౌడ్, వినోద్ కుమార్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సంజయ్, పార్టీ నాయకులు మాలోత్ కవిత, బాల్క సుమన్, గ్యాదరి బాలమల్లు, సతీష్ రెడ్డి, రజిని సాయి చంద్, పల్లె రవికుమార్, రాజాం యాదవ్, వాసుదేవరెడ్డి, గజ్జెల నగేష్, చిరుమల్ల రాకేష్, ఎర్రోళ్ల శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి:

- ప్రజావాణి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు..
- ప్రజావాణి దరఖాస్తులు 98: జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 27**

ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంపై కూడా కలెక్టర్ సమీక్షించారు. డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 60 దరఖాస్తులు, డిడబ్ల్యూఓ 11,డిపిఓ 6, డి ఏం అండ్ హెచ్ ఓ 5, మిగిలిన 16 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 98 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్బంగా అన్నారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డిఆర్డిఎ పిడి సన్యాసయ్య, డిఎంహెచ్వో వెంకటరమణ, సిపిఓ కిషన్, డిఇఓ అశోక్ జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు




## ఉద్యమకారుల హక్కుల కోసం మరో పోరాటానికి సిద్ధం

**మంథని, జూలై-27 (ప్రజాతీర్పు)**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు సోమవారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంథని విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేల్పుల గట్టయ్య, మండల అధ్యక్షుడు కాసిపేట సాంబయ్య, తెలంగాణ విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి మాట్లాడారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమకారుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు వాటిని విస్మరించిందని వారు ఆరోపించారు. కేకే కమిటీ ఏర్పాటు చేసి వినతిపత్రాలు స్వీకరించినప్పటికీ ఇప్పటివరకు ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేసి, ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేల పెన్షన్, రూ.1000 కోట్లతో ఉద్యమకారుల కార్పొరేషన్, ఉచిత వైద్యం, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల్లో 20 శాతం రిజర్వేషన్, ఉద్యమకారుల పిల్లలకు ఉచిత విద్య వంటి హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి స్పష్టమైన కార్యాచరణ ప్రకటించకపోతే రాష్ట్ర సచివాలయం ముట్టడి సహా రాష్ట్రవ్యాప్తంగా భారీ నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపన్న, జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం దేవేందర్, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు మంథని సాయికుమార్, మంథని సంపత్, రొద్ద లింగయ్య, ముసుకుల ప్రభాకర్ రెడ్డి, నామని ప్రదీప్, కుడుదుల లక్ష్మీనారాయణ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

## చలో సంసద్‌లో నేర చరితులు!

సీజేపీ ఆధ్వర్యంలో జూలై 20న నిర్వహించిన పార్లమెంట్ మార్చ్‌లో నేర చరిత్ర కలిగిన వారు పాల్గొన్నారని ఢిల్లీ పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. ఇందులో 101 మంది హత్య కేసుల్లో, 284 మంది దొంగతనం కేసుల్లో, 92 మంది మహిళలు లేదా చిన్న పిల్లలపై లైంగిక వేధింపుల కేసుల్లో నిందితులుగా ఉన్న వారు పాల్గొన్నారని వెల్లడించాయి. పోలీసులపై దాడులు చేసి, వాహనాలను ధ్వంసం చేసిన వారిలో సీసీ ఫుటేజీ ఆధారంగా 2,873 మందిని గుర్తించామని.. ఇందులో 989 మంది నేర చరిత్ర కలిగిన వారేనని తెలిపాయి.

# జర్నలిస్టుల హక్కుల కోసం ఢిల్లీలో గళమెత్తిన టీడబ్ల్యూజేఎఫ్

- జంతర్ మంతర్ లో తెలంగాణ జర్నలిస్టుల ధర్నా

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు, న్యూఢిల్లీ )జులై 27**




దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పై తెలంగాణ జర్నలిస్టులు ఢిల్లీలో గళమెత్తారు. కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పాత్రికేయులు పార్లమెంటు సమీపంలోని జంతర్ మంతర్ లో పెద్ద ఎత్తున ధర్నా చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన "ఛలో పార్లమెంట్" పిలుపునందుకొని రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఢిల్లీ తరలివచ్చిన పాత్రికేయులు ధర్నాలో పాల్గొని సమస్యలపై గొంతెత్తారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాను ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నాయకులు, ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ అధ్యక్షుడు మారూఫ్ రజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరి పక్షాన తెలంగాణ జర్నలిస్టులు ఢిల్లీలో పార్లమెంట్ వద్ద ధర్నా చేయడం అభినందనీయమని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పాత్రికేయుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ముందుండి పోరాటం చేయడం గొప్ప విషయమని అన్నారు. ధర్నా కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జర్నలిస్టులు కూడా ఈ ధర్నాలో పాల్గొని ఉద్యమానికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. దేశంలోని ప్రతి పాత్రికేయుడి హక్కుల కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ ధర్నాలో ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఉపాధ్యక్షుడు లియాఖత్, సభ్యులు మాన్విక మిశ్రా, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, రాష్ట్ర నాయకులు కుంచం శ్రీనివాస్, కుడుతాడి బాపురావు, కే. రమాదేవి, జగదీశ్వర్, పద్మనాభ రావు, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్ధరణ, రిటైర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జర్నలిస్టుల రక్షణ చట్టం, నేషనల్ మీడియా కమిషన్ ఏర్పాటు, జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పునఃసమీక్ష తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లకు అందజేశారు.

# రోడ్డు విస్తరణను అడ్డుకున్న బాధితులు

- ప్రజలకు నష్టం వాటిల్లకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని మొర

**హుస్నాబాద్ జులై 27 రవీందర్ ప్రజా తీర్పు**



మల్లె చెట్టు చౌరస్తా నుండి ఎల్లమ్మ చెరువు కట్ట వరకు నిర్మించ తలపెట్టిన రోడ్డు విస్తరణ పనులను ఆపాలని బాధితులు మొరపెట్టుకున్న సంగతి విధితమే. కాగా సోమవారం పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తా నుంచి ఎల్లమ్మ చెరువు వరకు ప్రతిపాదించిన 70 అడుగుల రోడ్డు నిర్మాణం పేద, మధ్యతరగతి కుటుంబాల్లో తీవ్ర ఆందోళనకు కారణమైంది. రోడ్డు విస్తరణతో ఇరువైపులా ఉన్న గృహాలు, దుకాణాలు, ఖాళీ స్థలాలు కోల్పోతున్నామని బాధితులు కన్నీటి పర్యంతమై తమ గోడును వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణ పనులను కాంట్రాక్టర్ ప్రారంభించేందుకు సిద్ధమవుతుండగా బాధితులు అక్కడికి చేరుకుని పనులను నిలిపివేసి తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న మున్సిపల్ అధికారులు, పాలకవర్గ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. బాధితులు, అఖిలపక్ష నాయకులతో కలిసి మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి కమిషనర్, పాలకవర్గ సభ్యులతో విస్తృతంగా చర్చించారు. దీంతో బాధితులు మాట్లాడారు. హుస్నాబాద్ పట్టణ అభివృద్ధిని తాము ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యతిరేకించడం లేదన్నారు. అయితే అభివృద్ధి పేరుతో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి రావడం బాధాకరమన్నారు. ప్రజల కన్నీళ్లపై అభివృద్ధి నిర్మించకూడదని, ప్రజలకు నష్టం కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టే మార్గాలను అన్వేషించాలని కోరారు. ఈ రోడ్డు విస్తరణ కారణంగా కొందరు పూర్తిగా ఇళ్లను కోల్పోతుండగా, మరికొందరు సగం ఇళ్లు, దుకాణాలు, ప్లాట్లు కోల్పోతున్నారని పేర్కొన్నారు. పూర్తిగా ఇళ్లు కోల్పోయే కుటుంబాలకు కేవలం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించడం కాకుండా, వారు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతానికి సమీపంలోనే ఇంటి స్థలం కేటాయించి గృహ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పాక్షికంగా ఇళ్లు, దుకాణాలు, స్థలాలు కోల్పోతున్న వారికి మార్కెట్ విలువకు అనుగుణంగా నష్టపరిహారం చెల్లించాలని కోరారు. మల్లెచెట్టు చౌరస్తా నుంచి రామవరం వైపు వెళ్లే ఈ రహదారి భారీ ట్రాఫిక్ ఉండే ప్రధాన రవాణా మార్గం కాదని, ప్రస్తుతం ఉన్న వెడల్పుతో పాటు అవసరమైన మేరకు 50 అడుగుల రోడ్డును, ఇరువైపులా 5 అడుగుల మోరీతో నిర్మించినా ప్రజల అవసరాలు తీరతాయని బాధితులు సూచించారు. అయినప్పటికీ తమ ఇళ్లు, స్థలాలు కోల్పోవాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా బాధితులతో సమావేశమై వారి సమస్యలు, అభిప్రాయాలు, సూచనలు వినాలని అఖిలపక్ష నాయకులు విజ్ఞప్తి చేశారు. ప్రజల జీవితాలతో ముడిపడిన ఈ అంశాన్ని మానవీయ కోణంలో పరిశీలించి, పేదలకు న్యాయం జరిగేలా తుది నిర్ణయం తీసుకోవాలని కోరారు.ల బాధితుల వినతిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్, పాలకవర్గ సభ్యులు సమస్యను సానుకూలంగా పరిశీలిస్తామని, బాధితుల అభ్యర్థనలు, పునరావాసం, నష్టపరిహారం అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైన పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.



## మంచిర్యాల : అక్రమ వసూళ్ల వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల)జూలై 27**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో ఉన్న గిరిజన బాలుర పోస్ట్ మెట్రిక్ వసతి గృహంలో విద్యార్థుల నుంచి స్కాలర్‌షిప్ దరఖాస్తుల పేరుతో ఒక్కొక్కరి నుంచి రూ.600 చొప్పున అక్రమంగా వసూలు చేసిన వార్డెన్ ను సస్పెండ్ చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సంబంధిత వార్డెన్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకుని వెంటనే సస్పెండ్ చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుంటే కొందరు అధికారులు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ వసతి గృహాల్లో చేర్పించిన తల్లిదండ్రుల వద్ద నుంచి స్కాలర్‌షిప్ దరఖాస్తుల పేరుతో రూ.600 వసూలు చేయడం పూర్తిగా దురుద్దేశపూరిత చర్యేనని పేర్కొన్నారు. ఈ విషయంపై ఇప్పటికే సంబంధిత జిల్లా శాఖ అధికారికి ఫిర్యాదు చేసినప్పటికీ, ఎటిడబ్ల్యూఒ తో విచారణ జరిపించి అక్రమ వసూళ్ల విషయాన్ని కావాలనే ఇద్దరు అమాయక విద్యార్థులపై నెట్టారని అన్నారు. ఈ ఘటనపై కలెక్టర్ స్వయంగా లోతైన విచారణ జరిపించి, అక్రమ వసూళ్లకు పాల్పడిన వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయడంతో పాటు జిల్లాలోని ఇతర వసతి గృహాల్లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్, జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ, నేషనల్ స్టూడెంట్ కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బచ్చలి అభిరామ్, అంబేద్కర్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అవునూరి ప్రసాద్, విద్యార్థి నిరుద్యోగ జేఏసీ జిల్లా కన్వీనర్ అంకం సాగర్, విద్యార్థులు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## బంగారపు గొలుసు అపహరణ యత్నం

**(చింతల పల్లివేణు రెడ్డి ప్రజా తీర్పు బోయినపల్లి మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా) జూలై 27**

పోలీస్ స్టేషన్ పరిధిలోని కొదురుపాక గ్రామంలో మహిళ మెడలోని బంగారు గొలుసు లాక్కొనేందుకు ప్రయత్నించిన ఘటనపై బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది. ఫిర్యాదుదారు కొండం విజయ తెలిపిన వివరాల ప్రకారం, 26-07-2026 మధ్యాహ్నం ఆమె కొదురుపాక గ్రామంలో నిర్వహిస్తున్న కిరాణా దుకాణంలో ఒంటరిగా ఉండగా, హెల్మెట్ ధరించిన ఓ గుర్తు తెలియని వ్యక్తి మోటార్ సైకిల్‌పై వచ్చి ముందుగా సిగరెట్ కొనుగోలు చేసి వెళ్లాడు. అనంతరం అదే వ్యక్తి మళ్లీ వచ్చి ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కొనేందుకు ప్రయత్నించగా, బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో నిందితుడు ఏమీ దోచుకోకుండా అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ మేరకు బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ రోజు వేములవాడ రూరల్ సీఐ శ్రీ ఎం. శ్రీనివాస్ గారు సంఘటనా స్థలాన్ని సందర్శించి ఘటనపై పరిశీలన నిర్వహించి బాధితురాలు మరియు స్థానికులను విచారించారు. నిందితుడిని త్వరితగతిన గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## మల్కాజిగిరి సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్. విజయ్ కుమార్

**(వినోద్, మల్కాజిగిరి, ప్రజా తీర్పు ప్రతినిధి) జులై 27**



మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ)గా ఎస్. విజయ్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో సి.సి.ఎస్ లో పనిచేసిన ఆయన, బదిలీపై ఇక్కడికి వచ్చారు. ?ఇప్పటివరకు మల్కాజిగిరి సీఐగా సేవలందించిన సత్యనారాయణ ఆర్థిక నేరాల విభాగం (ఈ ఓ డబ్ల్యూ )కి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న సత్యనారాయణకు స్టేషన్ ఎస్ఐలు, కానిస్టేబుళ్లు మరియు పోలీస్ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ విజయ్ కుమార్‌ను పోలీస్ సిబ్బందితో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు నేరుగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.



## జగిత్యాలలో ట్రాఫిక్ తిప్పలు తప్పించేందుకు పోలీసులు ప్రత్యేక డ్రైవ్

- ఎన్నో రోజులుగా కొనసాగుతున్న రైతు బజార్ సమస్యకు పరిష్కారం
- వ్యాపారులను రైతు బజార్‌లోకి తరలింపు
- టౌన్ సిఐ పి కరుణాకర్

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్ )జూలై 27**

జగిత్యాల పట్టణంలోని రైతు బజార్ పరిసర ప్రాంతంలో కూరగాయల వ్యాపారులు రహదారులపై వ్యాపారం నిర్వహించడం వల్ల గత కొంతకాలంగా తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ ఏర్పడి, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై ప్రజల నుంచి పలుమార్లు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో శాశ్వత పరిష్కారం దిశగా నేడు ప్రత్యేక చర్యలు చేపట్టారు. టౌన్ సీఐ పి.కరుణాకర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐ బి. మల్లేష్, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రవీణ్ , వార్డు కౌన్సిలర్ శ్రీమతి అరవ లక్ష్మి , ట్రాఫిక్ పోలీసు సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది సంయుక్తంగా రైతు బజార్ ప్రాంతంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. డ్రైవ్ సందర్భంగా రహదారులపై వ్యాపారం నిర్వహిస్తున్న హోల్‌సేల్ మరియు రిటైల్ కూరగాయల వ్యాపారులతో సమావేశమై, రోడ్డుపై వ్యాపారం వల్ల ప్రజలకు, ట్రాఫిక్‌కు కలుగుతున్న ఇబ్బందులను వివరించి, రైతు బజార్ ప్రాంగణంలోనే వ్యాపారం నిర్వహించాలని అవగాహన కల్పించారు. అధికారుల విజ్ఞప్తికి వ్యాపారులు సానుకూలంగా స్పందించి, స్వచ్ఛందంగా రైతు బజార్‌లోకి వెళ్లి తమ వ్యాపారాలను ప్రారంభించారు. అదేవిధంగా రైతు బజార్ ప్రాంగణంలోకి ద్విచక్ర వాహనాలు, ఆటోరిక్షాలు ప్రవేశించకుండా మార్కెట్ ప్రవేశ ద్వారాల వద్ద రెండు నిషేధ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీంతో మార్కెట్‌లో పాదచారుల రాకపోకలు మరింత సురక్షితంగా మారడంతో పాటు ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గింది. ఇకపై రైతు బజార్ వెలుపల రహదారులపై కూరగాయల వ్యాపారం నిర్వహించకుండా అందరూ సహకరించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. జగిత్యాల పట్టణంలో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు, ప్రజలకు సౌకర్యవంతమైన మరియు సురక్షితమైన రాకపోకలు కల్పించేందుకు ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని టౌన్ సీఐ పి. కరుణాకర్.మరియు ట్రాఫిక్ ఎస్ఐ.బి.మల్లేష్ తెలిపారు.

## క్వార్టర్స్‌కు అంకుశ్

భారత బాక్సర్లు అంకుశ్, సచిన్ సివాచ్, సాక్షి చౌదరి కామన్వెల్త్ గేమ్స్‌లో క్వార్టర్స్ చేరారు. సోమవారం జరిగిన పురుషుల 60 కిలోల విభాగం ప్రిక్వార్టర్స్‌లో సచిన్ 4-1తో విలియమ్ హ్యూవిట్ (ఇంగ్లండ్)ను ఓడించాడు. ఏకపక్షంగా సాగిన 80 కేజీల పోరులో అంకుశ్.. 5-0తో జన్ జాలన్ (అంటిగ్వా అండ్ బార్బుడా)ను చిత్తుచేశాడు. మహిళల 51 కిలోల ప్రిక్వార్టర్స్‌లో సాక్షి చౌదరి 5-0తో లెథబో మొడుకనెలె (బోట్స్‌వానా)పై అలవోక విజయంతో క్వార్టర్స్‌లో ప్రవేశించింది.



## కొక్కెరకుంటలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్

- సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలనపై అవగాహన
- పత్రాలు లేని 50 ద్విచక్ర వాహనాలు సీజ్

**రామడుగు, జూలై 27 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండలంలోని కొక్కెరకుంట గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. గ్రామంలో భద్రతా తనిఖీలు చేపట్టిన పోలీసులు ప్రజలకు సైబర్ నేరాలు, గంజాయి వినియోగం, రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రూరల్ ఏసీపీ విజయకుమార్ మాట్లాడుతూ యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులను నమ్మవద్దని, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ చెప్పవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని ఏసీపీ సూచించారు. కార్యక్రమంలో భాగంగా చేపట్టిన తనిఖీల్లో ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ వంటి సరైన పత్రాలు లేని 50 ద్విచక్ర వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. అనంతరం వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించి, జరిమానా విధించిన తర్వాత హెచ్చరికలతో వాహనాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్, రామడుగు, చొప్పదండి, గంగాధరల ఎస్ఐలు కోదాటి రాజు, నరేష్ రెడ్డి, వంశీకృష్ణతో పాటు సుమారు 100 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వెల్గటూర్ గ్రామంలో "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు

ఎస్సై పి ఉదయ్ కుమార్

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూలై 27**



జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, జగిత్యాల డీఎస్పీ శ్రీ కె. పురుషోత్తంరెడ్డి గారి సూచనలతో, ధర్మపురి సీఐ ఎ. రాంనర్సింహారెడ్డి గారి ఆధ్వర్యంలో, వెల్గటూర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. ఉదయ్ కుమార్ నేడు నేర నియంత్రణలో భాగంగా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో "నేను సైతం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెల్గటూర్ గ్రామంలోని బాలాజీ కిరాణా స్టోర్ యజమానుల సహకారంతో, వారి దుకాణం ఎదుట రహదారి స్పష్టంగా కనిపించే విధంగా రెండు నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ పి. ఉదయ్ కుమార్. మాట్లాడుతూ, సమాజంలో నేరాల నియంత్రణకు పోలీసు శాఖతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి వ్యాపార సంస్థ, వాణిజ్య సముదాయం మరియు దుకాణ యజమానులు తమ దుకాణాల ఎదుట రహదారులు స్పష్టంగా కనిపించేలా నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడమే కాకుండా, నేరాలు జరిగిన సందర్భాల్లో నిందితులను త్వరితగతిన గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఎంతో దోహదపడుతుందని వివరించారు. పోలీసు శాఖ చేపడుతున్న "నేను సైతం" కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా సహకరించి తమ ఇళ్లు, దుకాణాలు, వ్యాపార సంస్థలు మరియు పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, నేర రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు

# రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలి...

- మండల వ్యవసాయ అధికారి టి చందర్ రెడ్డి.

**హుస్నాబాద్ జులై 27 రవీందర్ ప్రజా తీర్పు**



చిగురుమామిడి మండలం ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం కారణంగా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని రైతులు నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటలు వేయాలని మండల వ్యవసాయ అధికారి తాటిపెల్లి పున్నం చందర్ రెడ్డి సూచించారు.సోమవారం సుందరగిరి రైతు వేదికలో రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు పంటల సాగుపై పలు సూచనలు చేశారు.నీటి వినియోగం ఎక్కువగా ఉండే వరి సాగును ఈ ఏడాది రైతులు తగ్గించుకోవాలన్నారు.తక్కువ నీటి వినియోగం, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలన్నారు.రైతు ముంగిట్లోకి నాణ్యమైన విత్తనాలను తీసుకురావడమే ఈ మేళా ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ పెసర్లు, కందులు, మొక్కజొన్న విత్తనాలను 50 శాతం రాయితీపై రైతులకు అందించాలన్నారు.రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ మేలైన విత్తనాలను తీసుకొని అధిక దిగుబడులు పొందుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సుందరగిరి సర్పంచ్ జంగ శిరీష,వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్,వ్యవసాయ శాఖ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020